13101

శ్రీరస్తు

శ్రీ వేణుగోపాలకృష్ణ పరబ్రహ్మణేనమః

శ్రీ

చక్రధారిశతకము

ఇది

గుంటూరుజిల్లా సత్తెనపల్లితాలూకా కంటెపూడి [illegible]
పింగళిమల్లయామాత్య కామాంబాగర్భశుక్తి ముక్తాఫలాయ
మానుండును, వివిధవిబుధజన విధేయుండును నగు
శ్రీయుత వేంకటసుబ్రహ్మణ్య కవిచే
రచియింపఁబడి,

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా కొమెరపూడి వాస్తవ్యులును
వెంకయ్యగారి పుత్రుండును భక్తజనాగ్రగణ్యుండునునగు
శ్రీయుత గుండవరపు మల్లిఖార్జునరావు
గారి ద్రవ్య సహాయముచే

గుంటూరు వాణీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె. 1935.

 Rs. 0-4-0.

ఓమ్

శ్రీరస్తు

శ్రీ వేణుగోపాలకృష్ణ పరబ్రహ్మణేనమః

శ్రీ చక్రధారి శతకము

ఇది

గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా కంశెపూడి గ్రామ నివాసి పింగళి

మల్లయామాత్య కామాంబాగర్భ శుక్తి ముక్తాఫలాయమానుండును,

వివిధ విబుధజన విధేయుండును నగు

వేంకట సుబ్రహ్మణ్యకవిచే

రచియింపబడి

గోపాలుని హనుమంతరాయ శాస్త్రిగారిచే

పరిష్కరింపబడి

గుంటూరు వాస్తవ్యులు

శ్రీయుత గుండవరపు మల్లికార్జునరావుగారి

ద్రవ్యసహాయముచే

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది.

1933

 వెల 0—8—0.

విజ్ఞప్తి

శ్రీమహావిష్ణుండీ పదునాల్గు భువనంబులం దనహృదయాంతరాళంబునందిడి సకలప్రాణి సమూహంబుల జననస్థితిలయాదులకు కర్తయై కేశవాచ్యుతానంతాది నామంబులం బ్రసిద్ధిం జెందు. నామహామహుని నామస్మరణ, స్నేహ, శ్రవణదాసత్వనమస్కారార్చనాదులను పరమభాగవతోత్తములు నిరంతరం బాచరించి కైవల్యపదవిం జెందిరని పెక్కు పురాణంబులు సూచించుచున్నవిగాన అట్టి విశ్వేశ్వరుని మహిమ, మనో వాక్కాయ కర్మలచే నుతింప బ్రహ్మాదులకైన దరంబు గాదన నా బోటి కించిజ్జ్ఞునకా భగవన్నామామృత పూరంబు గోచరంబగు? యనను నావంటి మూఢజనుడు జనన మరణప్రవాహాదుల మునుంగక దరిచేరు తెరవిదేయని శక్తికొలంది భగవద్గీత నుత్తరగీతాదుల సారాంశమును ద్విశతమేక సీసపద్యావళిచే స్తుతించి భగవదార్పితం బొనర్చినాడ గాన సుకవిజనపండిత బృందంబు లతిశయానుగ్రహమునుంచి ఇందలి లోపములను సవరించి సన్మానమందింప జేయుదురని వేడుచున్నాను.

ఇట్లు విన్నవించు విబుధవిధేయుండు,

ఎంగిలి వేంకట సుబ్రహ్మణ్యకవి,

సత్తెనపల్లి తాలూకా,

కంటెపూడి గ్రామనివాసి

శ్రీ వేణుగోపాల పరబ్రహ్మణే నమః

విజ్ఞప్తి

గుంటూరు తాలూకా-చిన కొండ్రుపాడు నివాసియగు
కొండభోగి భూషణరావుగారు యిట్లు వ్రాయుచున్నారు.

క॥ శ్రీకంఠపూడి పురవరి
ష్ఠో కోన్యోగమున నుండు ♦ నెరనియోగుల్
చేకొనిరి పింగళియన
నా కొర్రపువంశంబునంగ ♦ ఘనగృహనామంబుల్

క॥ వారాన్వయ కులములు శ్రీ
భారద్వాజ మునిగోత్ర ♦ భవ్యుండగు నతా
ధారుడు మల్లయ యనునొక
ధీరుడు తేజరిల్లె మంత్రి ♦ [illegible]

సీ॥ శ్రీశైలమున కేగి ♦ శ్రీశు సేవింపంగ
మక్కువ పడునొక్క ♦ మాఱు పోయి
అన్నము వర్జించి ♦ యయిదారు మాసముల్
పరమేశు గూర్చి తప ♦ ంబు సలిపి
చంద్రవపాలియను ♦ సర్పముంగళె యొసగ
శక్తికముల్ చిటిలించె ♦ శాశ్వతముగ
శాంతశమదమాది ♦ సద్గుణంబులు గల్గి
అష్టాంగయోగము ♦ లభ్యసించె
ననవరతము ఋషుల చెలిమి ♦ నలరె నట్టి
మల్లయాభిదు సుగుణాత్మ ♦ లెల్ల బేర్కొ
నంగ శ్రీశైల మల్లేశు ♦ నకును వచ్చ
యితరులకు నేరికె నుతింప ♦ నెల్ల యలవి

క॥ పొంకముగా నా మల్లయ
కుం గామాంబికకు బుట్టి ♦ గొడుకొక్కడు శ్రీ
వేంకట సుబ్రహ్మణ్యము
అంకితమిడె చక్రధారి ♦ కను శతకంబుల్॥ 4

ఉ॥ ఆవర చక్రధారి శత♦కాభిధ పుస్తకమెల్ల జూచితిన్
కేవల భక్తిపూరితము ♦ కేశవునిపై గల భక్తి జెప్పె నిం
దేవిధమైన లోపములు ♦ హెచ్చిన నయ్యవి దిద్దుడయ్య ల
క్ష్మీవరు భక్తుడాతడు సు♦మీబుధులార దయామయాత్ములై.

ఇట్లు విన్నవించు వివిధ బుధవిధేయుడు,

కొండభోగిభూషణరావు.

శ్రీ వేణుగోపాల మూర్త్యైనమః

విజ్ఞప్తి

గుంటూరు తాలూకా చిన కొండ్రుపాడు నివాసియగు
బలభద్ర పాత్రుని వేంకటసుబ్బయ్య శ్లోకము వ్రాయుచున్నాడు.

శా॥ శ్రీ మత్పింగళి వంశమందుదయమై ♦ సేవించు శ్రీకంఠు బల్
నామంబుల్ నిరతంబు నెంచి మదిలో ♦ నానందమున్ జెందు శ్రీ
కామాంబామణి మల్లయాభిదులకున్ ♦ గారాబు పుత్రుండ నీ
సామర్థ్యంబు వచింతు నేడు వినుమీ ♦ సాక్షాత్కరింపం బుధుల్॥

మ॥ వర శ్రీశైలములాది క్షేత్రములు దా♦వర్ణించుచున్ బోవుచున్
మరి బూజించుచు మౌని సంఘముల స♦న్మానంబులన్ జేయుచున్
గిరి ప్రాంతంబులనుండి మీజనకు మేల్♦కీర్తుల్ ప్రకాశింపగా
గురితో శంభునిగూర్చి సల్పె తపమున్♦గూర్మిన్ సురల్ మెచ్చగన్॥

ఉ॥ పింగళి వంశవర్ధనుడ ♦ పిత్రుసమానుడ విష్ణు నీశులన్
భంగములేని భావమున ♦ ప్రార్థన జేతు వహర్నిశంబులన్
మంగళమూర్తి చక్రధర ♦ మాధవకృష్ణ రమేశ శంకరా
చెంగటజేర్చి బ్రోవుమని ♦ చెన్నుగ మ్రొక్కుచు గొల్తు నెప్పుడున్.

చ॥ కరినుతు చక్రధారి శత ♦ కంబు రచించి సుభక్త కోటికిన్
మరి ముదమంద జేసితిరి ♦ మాధవు నామ సుధారసంబునన్
నరశతకంబు వ్రాయ విన ♦ వర్ధిలుచుంద్రు నరుల్ సుఖంబుగా
హరిస్మరణామృతంబు నను ♦ హాయిని జెందిన వారె యుత్తముల్ 4

క॥ శ్రీ చక్రధారి శతకము
ఆచంద్రార్కముగ భువిని ♦ నతిశయకాంతిన్
మేచకవర్ణుని కృపచే
వాచస్పతులౌననంగ ♦ వర్ధిలుగాతన్. 5

క॥ కలియుగ మైదుసహస్రం
బులపై పదిహేను యేండ్లు ♦ బుడమిని గడచెన్
విలసిత యానందాబ్దము
అలమధువున కృష్ణదశమి ♦ కంతయు ముగిసెన్॥ 6

సామర్థ్యము గలకోల
నీ సచ్ఛతకంబు జూచి ♦ తొందలి నెరసుల్
వాసిగల పెద్దలెల్లను
భాసిల్లగ దిద్దుడనుచు ♦ ప్రస్తుతి జేతున్ 7

క॥ బ్రహ్మోద్భవ వేంకట సు
బ్రహ్మణ్యము జెప్పె మంచి ♦ ప్రజ్ఞానమునన్
బ్రహ్మాఖ్య జనకు శతకము
బ్రహ్మార్పితమనుచు మది స ♦ భక్తి ముదమునన్॥ 8

క॥ శ్రీ చక్రధారి శతకము
వాచస్పతు లౌననంగ ♦ వర్ణించు కవిన్

మేచకవర్ణుడు హరి సం
కోచింపక బ్రోచుగాత • గోవిందుడొగిన్॥ 9

ఇట్లు విన్నవించు
పరమభాగవత భృత్యానుభృత్య భృత్యుడు
బలభద్రపాత్రుని వేంకటసుబ్బయ్య,
చినకొండ్రుపాడు, బోర్డుస్కూల్,
ప్రధానోపాధ్యాయుడు,
తా 20-4-1914 తాలూకా, జిల్లా, గుంటూరు.

శ్రీ జగదీశ్వరాయనమః

ఉ. శ్రేయముగాంగ దాంపత్యసర • సీరుహాక్షపత్పదదంతరంగుడై
త్త్వాయత పుణ్యశాలి కరుణాభరణుండు పరుయోగశాస్త్ర వి
ద్యోయుతు సత్యవర్తనుడు • ధీరుడు పింగళి వంశవర్ధనుం
డేయనఘుండు మల్లయము • హామహుడాయనమించె ధాత్రిపై 1

సీ॥ ధరణీశ గోత్రపాటి • భామునకు పిదప దా
గోత్రపాటి వంశ • మడన వెలసె
గాంచెనాత్మ భార్య • కామాంబయందుగు
మారుకలుపనగశ • తారుధీరు॥ 2

వ. ఆమహాత్ముండు

క. వేంకట సుబ్రహ్మణ్యాభి
ధానుడు తత్త్వజ్ఞవేది • యకలుషభక్తిన్
పొంకముగ గూర్చె సాధువ
శంకరమలచక్రధారి • శతకరాజమున్॥ 3

క॥ ఆమహనీయుని చరితం
బీమహిని నే జెప్పనేల • నేమన దీనిన్
ప్రేమ బఠించిన బలియుగ
దామునుంజేతి కడియమున • కద్దంబేలా॥ 4

చ॥ కరమనురక్తినేను శత ♦ కంబును సర్వము జూచియాత్మయం
దరుసము జెందినాడ బర ♦ మాత్ముని భక్తుల సాధుపద్ధతుల్
సరసులు నెల్లచోటులను ♦ చాటుట లోక ప్రసిద్ధమే కదా
గిరిశుడు సత్కృపారస వికీర్ణపు జూపుల జూచు నీకవిన్

సత్తెనపల్లి తాలూకా,
దొడ్లేరు.
27—9—17

ఇట్లు సజ్జనవిధేయుడు,
భీమిరెడ్డి వెంకటప్పారెడ్డి.

I read a number of verses in this book and have been impressed with the devotional character of the work. I heartily congratulate the author on his fine production.

Camp, Sattenapalli,
25th July 1919

(Sd.) V. RAMAYYA,
Hd Qrs Dy. Collector.

I have known this Poet for a long time past. He is the son of a father who is famed for his piety devotion and exemplary life He was addicted to Yoga Practice and never cared for the pleasures of life being absorbed in deep meditation. He at times used to fast for days and months it was said.

He was a great devotee of Sri God Malleswara of Sri Saila Mountain. When the Rohila free booters came there on a predatory excursion and robbed the temple of its valuable jewellary, he (Mallayya Garu, the father of the poet) was sitting in Yoga Samadhi in front of the temple. It was said that the robbers mistaking him for an archaka of the temple, questioned him about the jewels and receiving no reply from him sacked him with their swords. The talk goes that Mallayya garu did not feel the slightest pain. Though he lead a family life, he used to spend much of his time in devotion and meditation in Mangalagiri, Krosur, Ameenbada, Amaravati, Ponnur &c, besides Sri Sailam which was his beloved resort. It was said that Markandeya and Narada appeared to him once in a vision and promised him salvation. He composed a Seesa Malika

in memory of the sacking of Sri Sailam by Rohilas.

Such is the father of the Present poet He inherited the deep devotion of his father and his poetical talents to a certain extent. He composed three poems (1) Kesava Sathakam, (2) Chakradhari Satakam & Sankara Satakam, all breathing Bhakti from top to bottom He made no difference between Vishnu and Siva and showed his impartiality by the composition of the above three poems. The publication of the poems will, I trust, be of great benefit to the public in as much as they teach that love and devotion to God will secure salvation. The Poems will, I hope, see the light of Publication erelong.

(Sd). R. U. V. GOPALA RAO, B. A.,
Political Pensioner.
Sattenapalli,
3—9—19.

I have heard the Poems composed by the Poet, read over to me and I was very pleased to hear them. They breathe noble ideas of great Bhakti and are quiet

The son has certain commandable feelings of devotion, tried to justify his position as dutiful son of his great and pious father. May God give him the chances to further his access to reach the high position of his father. The verses deserve to be printed and presented to the use of others.

(Sd).
Salt Dept,
Narasaraopet, 9—9—20.

The author of these verses is the karnam of Kantepudy village. He is very God-fearing and religious man. As regards the devotion and yogi practice of his late father, I endorse the remarks made by Mr. R. V. Gopala Rao Pantulu Garu B. A.

(Sd). Mr. I. MOHIDDIN,
Tahsildar on leave.
16—7—21.

I read the Satakam through and through and am much pleased with the devotional nature of the work The writer has inherited his talents from his worthy father who shuffled off his mortal coil with the ease and hilarity of a "Rishi". The style is chaste and the poems are well worth the study.

(Sd). P. C. APPAL NAIDU,
Rev. Inspector.
24—1—22

ఓమ్ జగదీశ్వరాయనమః

సీ. శ్రీసదాశివపాద - సేవాధురీణుండు
రమణీయసుగుణ వి - రాజితుండు
సాధుజనస్తవ్య - సదమల చరితుండు
విమలమానసుండు దు - ర్విషయవిముఖు
డాద్యసంసేవాని - వార్యకీర్తిపరుం
డుత్తమచరితుండు - యోగరతుడు
కోరపాటికులాబ్ధి - కువలయాప్తుండు సు
బ్రహ్మణ్య సుకవి స - ద్భక్తిమీర
జెప్పె నీశతకంబు వీ - క్షించినాడ
భక్తిరసము ప్రధానమై - బరగుచుండె
భక్తవత్సలుడైన యా - పరమపురుషు
డాకవీశుని ననుకంప - నేలుగాత.

ది 17—9—22 సం॥

ఇట్లు విన్నవించు బుధవిధేయుడు,
అన్నపురెడ్డి శేషిరెడ్డి,
సత్తెనపల్లి తాలూకా, కోట నెమలిపురి,
పిడుగురాళ్ల పోష్టు,

శ్రీ సత్యనారాయణమూర్త్యాయనమః

ఈపద్యములు వ్రాసిన కోరపాటి వెంకట సుబ్రహ్మణ్యము గారు చాలా ప్రవీణులు. వారి తండ్రిగారుకూడా చాలా గొప్పవారని

వాడుక. ఈ వేంకట సుబ్రహ్మణ్యముగారు చాలా భక్తిపరులు, నేను వారిని బాగా నెరుగుదును.

(Sd.) భూ. వెంకటపతిరాజు వ్రాలు,
పోలీసు సబుయినస్పెక్టరు,
సత్తెనపల్లి, ది 24—3—23.

I studied this book more closely. The verses are very fine and reveal the piety and devotion of the author.

The author is the Karnam of Kantepudy. His father is said to be a saint. He did his penance mostly in Sri Sailam which is the abode of God Siva—The Karnam of Kantepudy, Mr. Korrapati Venkata Subrahmanyam is also a devotee. Mr. Mallayya garu the father of Venkata Subrahmanyam lived for about 90 years and lead a very pious life. He lived as a married man till the end of his life and never took Sanyasam, From this it can be seen that Gruhastasramam is the best of all people though living with their family can reach the goal, Moksham more easily than a Sanyasi and those that study this book will not only become pious men but will be a source of help to the world at large. No doubt it would be a hard task to become pious men in this age of Kaliyuga which is surrounded by sinners. People should see such men as their Gurus and lead a virtuous life in order to attain salvation

(Sd.) P. VENKATESWARLU,
R. I., Phirangipuram.
3—10—23.

I have fully gone through the book and am very much impressed with the devotional nature of the work. The verses are full of devotion of God and are worthy of its author. The father of the author of this little book has had the reputation of being a true devotee of God and of having proved invincible to the onslaughts of the Rohillas who attempted to murder him.

I wish this book would soon be printed and published for the good of the public.

(Sd.) M KOTESWARAROW,
Tahsildar.
3—8—23.

ఈ శతకము రచించిన కవిని షుమారు పదునైదు సంవత్సరములనుంచిన్ని అందులో కొంతకాలము ఖండపు రివిన్యూ యిన్స్పెక్టరుగా వున్నందున బాగా యెరుగుదును. వీరి పిత్రులు శ్రీశైల పర్వతమందు మహత్తరమైన తపస్సుచేసిన మహనీయులు. వీరుగూడా వారి గర్భమందు జనించిన కతంబున కొంతవరకు వారి శాంత స్వభావమునే గ్రహించి తమ కాలమునంతయు పరమేశ్వర భక్తియందే గడపేవారు. వారియొక్క శుద్ధ సత్వ స్వభావము, వైరాగ్య సంపత్తి, పరమేశ్వరుని యందలి యనన్యభక్తి యి శతకమే ప్రకటించుచున్నది. పరమేశ్వరుడు వారికి చిరాయువు లొసంగుచు వారి వంశమును నిత్యము శుద్ధసత్వ మార్గమందే ప్రవర్తిల్ల జేయవలెనని ప్రార్థించుచున్నాను.

కొమ్మరాజు నరసింహాం, బి. ఏ.,
29—3—24,

అదృష్టవశమున నేడు యీ శతకములోని కొన్ని పద్యములను చూచుటకు నాకు భాగ్యము గల్గెను. ఈ రూపమున భక్తిసామ్రాజ్యమును చూరగొన్న యుక్కవి తల్లజుడు ధన్యులలో ధన్యుడు. ఇందలి ప్రతిపద్యము భక్తి రసపూరితమై, సరళభావ సమన్వితమై, సహజపదధారా భూయిష్టమై, పామరులకైనను తెలియగల శైలిలో మాధుర్యముగా వ్రాయబడినది.

ఒకరిమెప్పునకుగాక, ఎట్టి ఫలాపేక్షయునులేక, అందుకని యెట్టి ప్రయత్నముచేయకయే సహజధోరణిలో భగవంతుని గానము చేయబడిన దగుటచే యీ శతకరాజమెట్టి మహోత్కృష్ట స్థానమును

బడయగలిగినదో నేను వేరుగా జెప్ప నవసరములేదు గాని మొదటి నుండియు, కొండవీటి సీమ, కవిఫల సస్యశాలిని యగుటచేతను వేమనాదులను గనిపెంచినదగుటచేతను అట్టి తల్లిపోలికలె మనకవియందు, గలియుండి, తన యిష్టమువచ్చినప్పుడు, యేచెట్టునీడనో యేగుట్ట కడనో, కూర్చుండి భగవంతుని దివ్య మహిమలను వర్ణించి, ఆనందించి తన్మయుడయ్యెనని మాత్రము యిచట చెప్పదగును.

మరి ౯: యిమ్మహనీయుడు కవిత్వమునకు పుట్టుపోసిన పింగళి వంశచంద్రుడు. సత్య శాంతధౌరేయుడు. సదాచారము, సచ్ఛీలము వీరికి పెట్టనిసొమ్ము. వీరిని నేను స్వయముగ నెరుగుదును. ఇట్టి శతకములనేకను రచించి ఆస్తికవ్రజము నలంకరింపజేయ వీరికి సర్వశక్తుల నొసంగుట కా జగదేకజనకుని ప్రార్థింపుచు దీనిని విరమింపుచున్నాడను.

గుడిపూడి,
20-4-24.

ఇట్లు విధేయుడు,
పరమాత్ముని లక్ష్మీనారాయణ.

I have gone through the verses and could read through them the devotional attitude of the author, who is the karnam of Kantepudy and whom I know for several years. He is a worthy son of a worthy father, who was well-known in these parts for his austerity and sincere devotion to God. The writer hopes to get this book printed and I wish him success in his attempt.

(Sd). S. MUKHYA PRANA RAO.,
S. Magistrate,
Sattenapalli,
20—6—24.

The author of this precious Satakam is well known to me as a great devotee and a philanthropist. The verses contained in this, when read out to me by his worthy son, I was overwhelmed with joy and was fully inspired with sensational sanctity. No one will be deprived of God·

liness when once this is picked up. I have no hesitation whatsoever to place this worthy Satakam next to Narasimha Satakam. The invaluable allusions contained in this will, I am sure, appeal every mind to cram them by heart with a view to utter them when the least opportunity is presented to meditate and concentrate upon the Almighty, be He Vistnu or Siva, irrespective of Trinity. May God enhance manifold his Bhakti and Vairagyam and give him long life and longivity a worthy son to the worthy father.

(Sd). P. SUBBARAYALU,
Veterinary Asst. Surgeon,
Sattenapalli,
21—9—24.

౨౦.

శ్రీహయగ్రీవాయనమః

ఉ॥ శ్రీకరు డార్యవందితుడు ♦ చిన్మయమూర్తి సమస్తలోక భ
ద్రాకరు డవ్యయుండు చతు ♦ రానన ముఖ్యసురాళి పూజ్యు డ
స్తోక యశోవిభాసి దితి ♦ సూనహరుండును మావరుండు దా
వీకననారతంబు గడు ♦ వేడుకబ్రోవ్రత గాత నీకవిన్.

సీ. శ్రీశైల మల్లేశు ♦ సేవింపగా వెళ్లి
యుగ్రతపంబులో ♦ నుండెనెవడు
క్రూరులౌ రోహిలాల్ ♦ క్రుద్ధతన్ తనుగొట్ట
చెక్కుచెదరని సు ♦ స్థిరుడెవండు
తన తపశ్శక్తిచే ♦ తను మునిశ్రేష్ఠులౌ
నారదాదులగాంచు ♦ నభ్యుడెవడు
నిరతంబు దపమునే ♦ నెలవుగా గైకొని
భక్తిమై గ్రాలెడి ♦ భక్తుడెవడు

గీ॥ అట్టి ధీరుడు మల్లయా ♦ హ్వాయుడు ఘనుడు
వారికిని చూడ కామాంబి ♦ కారమణికి

బుట్టి నీ కవి వ్రాసె నీ ♦ పొత్తమరయ
గాంచి సంతసమందితి ♦ కలుషమడగ.
తే॥ గీ॥ క్రొత్తపాటి కులాబ్ధికి ♦ కుముదసఖుడు
సుకవిధీరుడు భక్తుడు ♦ సుజనుడార్యు
డమల యశుడును సుబ్రహ్మ ♦ ణ్యాఖ్యుడరయ
వ్రాసె దీనిని కృపతోడ ♦ వాసిగాంచ.
ఉ॥ ఎచ్చట నేరసంబుదగు ♦ నెచ్చట నేవర శబ్దజాలముల్
నెచ్చట మంచిభావములు ♦ నెచ్చట యుక్తులు భక్తిమార్గముల్
నెచ్చట నే సమాసములు ♦ నింపును పెంపుగ నింపుచుండునో
నచ్చటజేర్చె వాని సుగు ♦ ణాఖ్యుడు నీకవి మెచ్చ నెల్లరున్.
గీ॥ కలుష మడచును భక్తిమా ♦ ర్గములజూపు
నర్థముల నేర్పు బుద్ధిమాం ♦ ద్యమును బాపు
పుణ్యమునొసంగు జదివెడి ♦ పుణ్యులకును
గాన ప్రతివారు చదువుడు ♦ కరముదీని.

ఇట్లు విబుధజనవిధేయుడు,
నందిగామ శేషయ్య,
వీరగోపాల కృష్ణానాథ శరణాలయపు రెండవమాష్టరు,
పిల్లుట్ల.

పల్నాడుతాలూకా,
పిల్లుట్ల.
21—1—25

The author of this book is the son of the well known Saint, Pingali Mallayya kavi. It is said that while he was doing penanct on the hills of Sreesailam, he wass attacked by the Rohillas who had attempced to murder him. But he coolly submitted to their onslaughts. The only Peculiarity in this saint was that he made such a penance while he was in the 'Garhastyam' that even the sanyasis could not do. The verses composed by the author are very interesting and teach entire devotion to God. My short experience of this author is that he spends more time in devotion than to his house-hold affairs. I pray God that the author should be bestowed long life so that he may write some more books which teach devotion. Like

Bammera Potaraju, the well-known author of Bhagavatam, the author of this little book has dedicated this book to the god Sreerama of Bhadrachalam.

(Sd). P. L. NARASIMHAM,
Revenue Inspector,
28—1—25.

I read the verses in the Chakradhari Satakam composed by the poet who is well known as a great devotee. I have known him for several years and the work is an expression of his great devotion to God

(Sd). H. VAIDYANATHIAR,
Tq. Hd. Accnt.
Sattenapalli,
21—8—25.

I have gone through the చక్రధారి శతకము composed by Subrahmanya kavi, Karnam of Kantepudy village in Sattenapalli Tq. with great pleasure. The verses are written in an easy loving style and are full of devotion. In this respect (devotion) he may be said to be a worthy son of a worthy father for his father was known to be a very great devotee and more or less a saint in his days.

Kantepudy, 30—8—25.

(Sd) M. SANKARAYYA,
Deputy Inspector of Schools,
Sattenapalli East Range.

శ్రీ శంకరాయనమః.

ఈగ్రంథమునందలి పద్యములు చాలా సంతోషముతో చదివితిని. ఇందలి పద్యములయందు భక్తి, జ్ఞాన, వైరాగ్యములు, యిమిడియున్నవి. కొన్నిభాగములయందు ఉపనిషదర్థంబులును, భగవద్గీతాభావంబులును కనబడుచున్నవి. ఈ గ్రంథకర్త పూర్వికులు తపస్సంపన్నులై యుండియున్నందున వీరికి యిట్టి భక్తిభావము కలు

గుట స్వాభావికము. సర్వజనులు యీగ్రంథమును పఠనజేసి కృతార్థులగుదురుగాకయని ప్రార్థించుచున్నాను.

బ్రహ్మాండం రామశాస్త్రి, బి. ఏ.,
హెడ్ క్లర్కు, రివిన్యూడివిజనల్ ఆఫీసు,
గుంటూరు,
ది 29—9—25 సం||

The author of this Chakradhari Satakam traces his ancestry from that of Pingali Surana, one of the best Telugu Poets. The author's father is renowned for piety and saintly life, lead by him. He is said to have met the oldest Rishis while performing Tapassu on the Srisaila Parvatam

The author has inherited the virtues of his father in the matter of his devotion and that of his ancestor, Surana in the matter of his Poetry. The verses of this Satakam are full of devotion and I wish the book would soon be placed in the hands of the public.

(Sd). P. CHAKRAPANI,
Labour Inspector.
25—10—26.

పంచరత్నములు

సీ|| తాము పంపినయట్టి పా • త్రంబుc బ్రేమ
నందినాడను సంతోష • మందినాడ
చదువు సంధ్యలు రానట్టి • జడునినన్ను
గొప్పజేయుట శిష్యుపై • కూర్మి యొకద||

క|| కృతిభర్త చక్రధారుడు
కృతికర్తయు మోక్షకామి • కేవలమును సం
స్తుతిపాత్రమైన పండిత
తతిదగు యుద్దేశ్యమేల • తర్కింపంగన్||

మ॥ కవితా నైపుణి గల్గినందులకు ని - క్కలంపు చిత్రంపు స
త్కవులం బోలికగాంచి నైహిక మని ♦ త్యంబంచు సద్భావ గీ
తవితానంబు రచింపబోక భగవ ♦ ద్ధ్యానైక చింతారతిఁ
భువనేశుం గొనియాడ గల్గితిరి మీ - పూర్వంపు పుణ్యంబుచేన్॥

గీ॥ చక్రధారీశు శతకం బ ♦ వక్రభక్తి
రసము చిప్పిలి పారకు ♦ రాతిగుండె
నేని కరగించి మారు స్మ ♦ రింపజేయు
చిన్మయాత్మకు లీలా వి ♦ శేషములను॥

గీ॥ భక్తి తలమున్కలగునట్టి ♦ పట్టు నందు
వ్రాసితిరిగాన బదముల ♦ భావ మధిక
మించె నొక కొన్నిచోటుల ♦ మిమ్ముబోలు
వారలకెగాక నలవియే ♦ వానిదెలియ॥

ఇట్లు,
పండిత విధేయుఁడు
వావిలాల నరసింహారావు,
కొమిరెపూడి.

కృతజ్ఞత.

సీ॥ శ్రీ ధరాస్థలిలోను ♦ శ్రీకరంబై యొప్పు
గుంటూరు పురమందు ♦ కొమరు మిగుల
నివసించి మాన్యుల ♦ నిస్తుల కృపచేత
రాము కార్యములందు ♦ రక్తిగలిగి
కరమొప్పు శ్రీగుండ ♦ వరపు బ్రాహ్మణవంశ
జాతుడౌ వేంకయ్య ♦ సాధుమతికి
భార్యయై యొప్పెడు ♦ వర లక్ష్మమాంబకు
సుత పంచకంబౌచు ♦ నతులమహిమ

పుణ్యుండు కోదండ ♦ పాణి సీతారామ
యాఖ్యుండు శంకరా ♦ భిఖ్యునవల
సుబ్బరావును మఱి ♦ సాంపౌనగూర్చెడు
యైదవ సూనుండు ♦ యనఘుడైన
మల్లికార్జునశర్మ ♦ మాననీయులు వీరి
కీర్తులు చిరమువ ♦ ర్ధిల్లుగాక
సుతు లైదుగురిలోన ♦ వితరణ గుణశాలి
మల్లికార్జునరావు ♦ మంచిసుగుణు
డై యొప్పి గుంటూరి ♦ యాంజనేయస్వామి
దేవళంబున నూత్న ♦ దీప్తిగలుగ
ప్రాకారముల దీర్చి ♦ ప్రాభవం బొప్పగా
ధ్వజము నెత్తించియు ♦ విజయమొప్ప
సాధుజనావళుల్ ♦ చక్కగా నివసింప
మందిరంబు లొనర్చి ♦ మహిమదనర
హరినామ స్మరణంబు ♦ ననుదినంబు నొనర్ప
హరిదాసులను నిల్పె ♦ నర్థమిచ్చి
యిదిగాక హెచ్చైన ♦ దింకొక్కటియు నుండె
కవిరాజ నిర్మాణ ♦ కావ్యచయము
నచ్చు గూర్పింపగా ♦ ససమానమౌ ద్రవ్య
సాహాయ్య మొనరించు ♦ సద్గుణుండు

తే॥ గీ॥ కాన మత్కృతమౌ మోక్ష ♦ గ్రంథమైన
చక్రధారీశు శతకంబు ♦ శాశ్వతముగ
పుడమివర్ధిల్ల ముద్రణం ♦ బును నొనర్చ్చు
నట్టి మీ కగు ఘనమైన ♦ నన్వయంబు
నుండగలదయ్య రవిచందు ♦ లుండువఱకు
రామచంద్రుని కృపవల్ల ♦ రమ్యముగను.

ఇట్లు,

గ్రంథకర్త.

శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః.

భక్తిజ్ఞాన వైరాగ్య నీతిమార్గములుకల ప్రకరణము.

చక్రధారి శతకము.

ప్రథమ భాగము.

సీ॥ శ్రీజనార్దనశౌరి ♦ సిరియు భూదేవియు
చేరియిర్వంకల ♦ సేవ జేయ
వాణీశ్వరుడుగొల్వ ♦ వరశచీపతి వేడ
శ్రీరతీపతి మ్రొక్క ♦ శీఘ్రముగను
సనకసాదులువచ్చి ♦ సంస్తుతింపవిశేష
ఖేచరాదులువచ్చి ♦ కీర్తినెన్న
మానివరులువచ్చి ♦ మధుర భాషలుబల్క
సాధువాదములెల్ల ♦ సందడింప
లోకపాలురు మొదలు సు ♦ శ్లోకులెల్ల
ప్రాకటంబుగ గొనియాడ ♦ భక్తకోటి
కేవిపత్తులు రానీక ♦ నెపుడు బ్రోచు
చక్రధారీశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి

సీ॥ మారజనక సురేశ ♦ ద్వారపాలక శిక్ష
యదువంశభవపక్ష ♦ యార్తరక్ష
ఫాలలోచన మిత్ర ♦ నీలదేహాపవిత్ర
కోటిభానువికాస ♦ కోమలాంగ
ప్రమథగణాధీశ ♦ ప్రకటగజానన
సంస్తుత్యపరమేశ ♦ సార్వభౌమ
కార్తికేయహితేశ ♦ కాలభైరవ త
వీరభద్రస్తుత ♦ విశ్వరూప

ధారగోవింద సకలేశ ♦ దాసపోష
నందనందన సుకుమార ♦ నగధరేశ
దురితహరణేశ మాంపాహి ♦ ద్వారరమేశ
చక్రధారీశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి॥ 2

సీ॥ నిర్విఘ్నవృత్తికై ♦ నిజగజాననునెంతు
వరశబ్దములకయి ♦ వాణి దలతు
ముద్దుపల్కులొసంగ ♦ ముక్కుతిమ్మన గొల్తు
నాంధ్రంబు రచియించు ♦ నల్లసాని
పెద్దనాహ్వాయు కీర్తి ♦ పృథుభక్తివర్ణింతు
పోతాభిధానుని ♦ ప్రీతిగాంతు
కాళిదాసునిపాద ♦ కంజంబులు నుతింతు
తిక్కనార్యు స్మరింతు ♦ మిక్కుటముగ
వసుధ శ్రీకంఠుసేవలు ♦ వదలకెపుడు
సత్కృతు లొసంగవేయని ♦ సంతతమును
కోరి శతకంబొనర్చెద ♦ కొమరు మిగుల
చక్రధారీశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి॥ 3

సీ॥ కమలబాంధవ పుత్రు ♦ కరుణించినాడవో
విమలమార్గము దెల్పి ♦ విదురునింట
భుజియించితివిగదా ♦ భోగి తల్పశయాఢ్య
కమలనేత్ర వికాస ♦ కలుషనాశ
పవమాన సుతవంద్య ♦ పావనాంచితగాత్ర
సాగరాత్మజలోల ♦ సారసాక్ష
గాంధార పతితోడ ♦ బాంధవం బొనరించి
మగధరాజునుగూర్చి ♦ పగనుదీర్చి
రాజసూయాధ్వరంబును ♦ రాజులెన్న
ధర్మజునిచేత జేయించి ♦ తాల్మితోడ
సకల సామ్రాజ్య మిచ్చితౌ ♦ నరసులెన్న
చక్రధారీశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 4

సీ॥ ముచికుందు రక్షించి ♦ మోక్షమిచ్చితిగదా
దినకర కులజాత ♦ దీనపోష
గోపిక లోకవంక ♦ ప్రాపునీవని గొల్వ
కాపాడితివిగదా ♦ కంజనయన
నీ పదాబ్జము నమ్మి ♦ యేపార గొలచిన
ద్రౌపది కభయంబు ♦ దడయకొసగి
సీర పాణినిగూడి ♦ మీరి యీజగమంత
పాలించితివిగదా ♦ పద్మనయన
పాప సాధుల శిక్షించి ♦ జగతి సకల
వర్ణధర్మము లెల్లను ♦ వరుసనుండ
గను నొనర్చితి నీవెగా ♦ ఘనముకుంద
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి॥ 5

సీ॥ మునులభార్యలు దెచ్చి ♦ కొనిన యన్నముదిని
కోర్కెలు దీర్చిన ♦ గుణివినీవె
యతి ధైర్యమునవొచ్చి ♦ యా మడుగులోనున్న
కాళింగు ప్రాణముల్ ♦ గాచితీవె
విషము ధరించి బల్ ♦ మిషతోడ వచ్చిన
బూతకి జంపిన ♦ బుడుతవీవె
వినువీధి నేతెంచు ♦ ఘను తృణావర్తుని
బడగూల్చినట్టి బా ♦ లుడవునీవె
దీనతనువేడ బలిభార్య ♦ దిగులుమాన్పి
నురగలోకంబు జేర్చిన ♦ యోజ్ఞవీవె
వరగుణోద్దామ నిస్తుల ♦ వరదనీవు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి 6

సీ॥ సర్వలోకములందు ♦ సాక్షాత్కరింపుచు
ద్వారకాపురిలోన ♦ జేరిదేవ
సంసారికైవడిన్ ♦ సంప్రపదమునొంది
కంసుని హరియించి ♦ కరము మీరసి

వనమాలివైనీవు ♦ ననయంబు జగమందు
వేడ్కజనింపగా ♦ వెలసితౌర
భూభారమును బాపి ♦ స్వాభావికంబగు
పదము జెందితివయ్య ♦ పద్మనాభ
గోపచయమునకెల్లను ♦ గొదువలేని
యాపదలబాపి నీకృప ♦ జూపినావు
ఎల్లసుజనుల బ్రేముడి ♦ నేలినావు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి॥ 7

సీ॥ తాటకి దునుమాడి ♦ మేటివిశ్వామిత్రు
తోడనే యరిగిన ♦ తోయజాక్ష
గౌతమపత్నికి ♦ ఘనశాపమును బాపి
మిథిలాపురికినేగి ♦ విధికృతముగ
పూజలగొనియంత ♦ భూతేశు చాపంబు
విరచి కీర్తినిగాంచి ♦ సరగద్రోవ
భార్గవుడెదురైన ♦ బాణంబుగొనివేగ
కరుణించి యంపిన ♦ కంజనేత్ర
వరుస సాకేతపురికేగి ♦ పరమసాధ్వి
జానకినిగూడి సన్మౌని ♦ జనము బొగడ
పట్టభద్రుండవైతివో ♦ పరమభద్ర
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి॥ 8

సీ॥ అక్రూరునకు దేవ ♦ యఖిలంబు నీరూపు
జలములజూపిన ♦ సాధురక్ష
యాదిగాద మధురకు ♦ నతివేగమున నేగి
ముందుజంపితివి నీ ♦ వందు రజకు
పటములన్నిధరించి ♦ పలుమారు బుష్పముల్
మాలికు డొసగగా ♦ మరియుదాల్చి
అలివేణివక్రంబు ♦ దిలకించి సరిజేసి
మదగజంబుల ద్రుంచి ♦ మగుడవచ్చి

ముష్టికునిగూల్చి చాణూరు ♦ నష్టపరచి
కడమవైరుల ఖండించి ♦ కరముమెరసి
మేనమామనుజీల్చిన ♦ మేటివీవె
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి॥ 9

సీ॥ పవమానతనయుండు ♦ లవణాబ్ధివడిజేరి
సీత సుక్షేమంబు ♦ స్థిరతదెల్ప
వానరబలముతో ♦ వడి లంకశోధించి
మూలబలంబుల ♦ కాలదున్మి
కుంభనికుంభాది ♦ గంభీరులనుద్రుంచి
కుంభిని నీకీర్తి ♦ జృంభణముగ
శరణుజొచ్చిన మెచ్చి ♦ సరమనాథునిబ్రోచి
పౌలస్త్యుదునుమాడి ♦ ప్రతినజెలగ
నరవిభీషణునకు లంక ♦ సరగనొసగి
సీతగైకొనియు నయోధ్య ♦ జేరితౌర
నీమహాత్వంబు నెన్నంగ ♦ నేర్తురెవరు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి॥ 10

సీ॥ నీచక్రముల్ద్రిప్ప ♦ నీభక్తులకుగాక
నితరులకలవియే ♦ యిందిరేశ
నీమూర్తిదర్శింప ♦ నీశ్రితులకుదప్ప
పరులకు నలవియే ♦ యురగశయన
నీపదధ్యానంబు ♦ నిల్పినవారికి
నజ్ఞానరహితమా ♦ నమరవినుత
నీయోగదృష్టిచే ♦ నిఖిలంబు వీక్షింప
నీయందె మగ్నుడౌ ♦ నిర్మలాత్మ
దేవ నీకంటెనొకేది ♦ దిక్కుధరను
దీనమందార గిరిధర ♦ దితిజనాశ
నీలగిరివాస సర్వేశ ♦ నిర్జరేశ
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి॥ 11

సీ॥ గుహునిభక్తికి మెచ్చి ♦ బహుగాను కృపహెచ్చి
వరములిచ్చినతండ్రి ♦ పరమపురుష
ప్రకటించి ఖగరాజు ♦ జగతిలో నిన్మోయ
సకల సౌఖ్యములిచ్చి ♦ సాకినావు
నాగరాజొకసెజ్జ ♦ బాగుగానీకౌట
బాలాళిపతిగాగ ♦ బంపినావు
జగమందు నీనామ ♦ జపమునుజేయంగ
వాణి వాక్కులనుండ ♦ వదలినావు
గుహల మృగరాజులుండగా ♦ గూర్చినావు
మెరుపు నాకాశమందుంచి ♦ వరలినావు
పరమభక్తులు ప్రార్థింప ♦ బరగినావు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి 12

సీ॥ వాలిసుగ్రీవులు ♦ వారన్నదమ్ములు
భాగంబుకోసమై ♦ బంతగించి
సమరంబుసేయంగ ♦ సర్వేశనీవప్పు
న్యాయంబు సుగ్రీవు ♦ నందుగలుగు
టెరిగియుంతట రాజ్య ♦ మెలమితోనిప్పించి
వాలినిజతగూర్చి ♦ యతిరయమున
నన్యాయయుతుడైన ♦ యావాలిదునుమాడి
పట్టంబు సుగ్రీవు ♦ పాలుజేసి
అంగదునిగూడ నిప్పించి ♦ యాంజనేయు
తోడ సఖ్యంబునెరపించి ♦ తొల్లికపుల
కెల్ల హర్షంబుగూర్చిన ♦ నల్లనయ్య
చక్రధారీశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి॥ 13

సీ॥ దశకంఠుతలద్రుంచి ♦ పశుపతివిలునొంచి
విశ్వమందునకీర్తి ♦ వెలుగగాను
రాతినాతిగజేసి ♦ పాతకులవధించి
ప్రీతితోసీతను ♦ పెండ్లియాడి

పరశురామునిగర్వ ♦ భంగంబుగావించి
పరగనయోధ్యకు ♦ నరుగుదెంచి
రాజ్యంబుపాలించి ♦ రక్షించిప్రజలను
వీక్షించి కృపజూచి ♦ వెలయురామ
గరుడవాహన లక్ష్మీశ ♦ కమలనేత్ర
నేరమెన్నకనన్బ్రోవు ♦ మేరుధీర
రవికులోత్తమ రఘురామ ♦ రామరామ
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 14

సీ॥ శబరియేకులజాతి ♦ చక్కగాజూడంగ
వాల్మీకియేవంక ♦ వాడుధాత్రి
విదురునిస్థితియెద్ది ♦ వివరంబుగాగన
గంగాతనూజుడ ♦ నంగనెవడు
రాధాసతీసుతు ♦ ప్రకరణమెయ్యది
నారదుజన్మప్ర ♦ కారమెద్ది
సంజయుడేకుల ♦ సంజాతుడయ్యెనో
వ్యాసుని పుట్టుక ♦ దీసికనుడు
యిందరికి ముఖ్యమురుసేవ ♦ లందగానె
జాతినీతులవేమయ్యె ♦ జగతిజూడ
పరమసాయుజ్యమేకదా ♦ భక్తవరద
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 15

సీ॥ ఇనుమయస్కాంతము ♦ ననులీయమారీతి
హరిరాక కబ్జంబు ♦ లరయుభాతి
కుముదముల్ చంద్రుని ♦ గోరుచుండెడుమాడ్కి
కేకియామేఘుని ♦ రాకగోరు
భంగిజకోరముల్ ♦ బరగజంద్రునికళ
లాస్వాదనమొనర్చు ♦ నట్టిగతిని
మకరందముల్ గ్రోలు ♦ మదబంభరమురీతి
మగువప్రాణేశుపై ♦ మనసుగల్గు

నఱులనాకును నీమీద ♦ నాసగలిగె
దీనపోషణ నెటుకడ ♦ తేరిచెదవొ
భ్రమరకీటక న్యాయంబు ♦ పగిదిధాత్రి
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 16

సీ॥ కోకిలపలుకుగా ♦ గూయునే వాయసం
బెంత కష్టించిన ♦ నిటునటైన
నాగాంతకువలె కృ ♦ ష్ణాయననేర్చునే
కొక్కురతనశక్తి ♦ కొలదికనిన
కలకంఠమనగూయ ♦ గలుగునే ఘూకంబు
శుకముతో బలుకునే ♦ చూడక్రౌంచ
మునుభగవ్యాజంబు ♦ భువిగూయునేరథాం
గమనెడి పక్షితో ♦ గలసిచటక
మిటుల కౌజునుగూయునే ♦ యాయడేగ
మాలకాకులుగూయునే ♦ మహినెమ్లి
కరణసట్టులె పుణ్యులు ♦ కలుషమతులు
చక్రధారీశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి 17

సీ॥ విపినభూములనుండు ♦ వేదండములకేల
సుందరమాలికా ♦ నందతతులు
వృక్షాగ్రఫలములు ♦ భక్షించుకపులకు
మణిహారములవేల ♦ మరియుదాల్ప
చీకువానికిదేల ♦ షోకైనముకురంబు
కనిపించునేదాని ♦ గాంతియరయ
బధిరున కేటికి ♦ బల్మారుసత్కథల్
వినజాలునేవాని ♦ వీనులలర
మూకవానికి వేదంపు ♦ ముక్కలేల
షండునకుకామినీభోగ ♦ సరసమేల
కుజనునకు కీర్తిఘనమేల ♦ కుతలమందు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 18

సీ॥ అజ్ఞానియెరుగునే ♦ సుజ్ఞానమార్గముల్
నెరిసమాధిప్రపూర్ణ ♦ మెరుగుగాని
ఆలచస్థవయందు ♦ నంటియుండినయట్టి
దుగ్ధముల్ ద్రావనే ♦ దొడరిబిఱుదు
లవనిగొబ్బరి ఫలం ♦ బందలిసలిలంబు
ద్రాగగనేర్చునే ♦ సరగగపియు
కడుబృహన్నలుడయ్యు ♦ ఘనరాచకాంతల
గోరిరమించునే ♦ కొమరుమిగుల
నటువలెనె దేవనీరూపు ♦ నాత్మయందు
అంతరాత్మగనుండుట ♦ నరయలేక
చింతనొందెదరవనిలో ♦ చిత్రగతుల
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 19

సీ॥ బదరికాశ్రమమందు ♦ కుదురుగామునులకు
బోధించితివిగద ♦ పుణ్యచరిత
పంపాసరసియందు ♦ నింపొంద నరునితో
సల్లాపమాడితే ♦ సాగ్రభామ
దండకాటవియందు ♦ నుత్తమసన్మునులచే
నర్చనల్ గొంటివే ♦ యాదిదేవ
మధువనంబునకేగి ♦ మధుని ఖండించియు
తదనంతరము కణ్వ ♦ తపసితోడ
నిలచి ముఖ్యార్థములదెల్పి ♦ నీలగిరికి
బోయి యచ్చోట నివసించు ♦ ముఖ్యులకును
పరమమార్గంబు దెలిపిన ♦ ప్రభుడవీవ
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 20

సీ॥ పద్మాక్షయనినంత ♦ బాయును కలుషంబు
యచ్యుతాయనునంత ♦ నడగునఘము
వాసుదేవాయన ♦ వదలును వృజనంబు
సంకర్షణాయన ♦ సమయుభవము

పురుషోత్తమాయన ♦ బోవును దురితంబు
విశ్వరూపా యన ♦ విడుచునంహ
మరవిందనయననా ♦ దరుగును పాపంబు
గోవిందయన్నను ♦ గూలుదుష్కృ
తమ్ము ప్రద్యుమ్న యనిన సౌ ♦ ఖ్యమ్ము సుమ్ము
కౌరవమాలిన పలుకులు ♦ పలుక నేల
వెలుతె మిమ్ము నర్చించి ♦ మొఱలిడక
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 21

సీ॥ చిగురాకుబోలిన ♦ సొగసగు నీయంఘ్రు
లామునిచయ హృద ♦ యములనుంచి
శతపత్రనయననీ ♦ యతుల సామ్రాజ్యంబు
సాగరాత్మజకిచ్చి ♦ సరసగతుల
దనరారు నీరూపు ♦ తగిన నిర్జరవర
ములకొసంగితి వహో ♦ మోహనాంగ
పాముసెజ్జబిరాన ♦ పరమేష్ఠికి నొసంగి
తక్కిన వస్తువుల్ ♦ త్వరితగతిని
పాకశాసనునకునిచ్చి ♦ పరమభక్త
వరుల రక్షింప వేంచేసి ♦ వరములొసగి
తౌర నిన్నెన్నతరమె నీ ♦ యుర్వియందు
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 22

సీ. నందనందనుడవై ♦ గొందులు బహుదూరి
పొందుగోరితి వహో ♦ యిందుముఖుల
చిరుతప్రాయమునాడు ♦ గరితలందరిచేత
చేతులెత్తగజేసి ♦ చీరెలిడియు
వేణునాదంబూది ♦ విపినంబు జేర్చి యీ
లీలవత్తురె సిగ్గు ♦ మాలియనుచు
పరమాత్మ నీరూపు ♦ కరమర్థిజూపక
నగుపడవైతివో ♦ నర్ధరాత్రి

చెలియలందరు నీపేరు ♦ చెప్పి బిలచి
సకల తరులార మాకృష్ణు ♦ జాడదెల్పు
డనిన గనుపించి తామీద ♦ ఘనతజూపు
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 23

సీ॥ కువలయేశ్వరవంశ ♦ ఘోరాటవినిగాల్ప
గోత్రామరులసొమ్ము ♦ గొనుటయగ్ని
భూపాలకుల నిజో ♦ భూతిసింధువణంచ
జ్యాసుత వి తమౌ ♦ జ్వలనసమము
విశ్వంభరేశుల ♦ విత్తమర్క గిరిగూల్ప
యచలామరాళిద్ర ♦ వ్యముకులిశము
అవని సత్పతుల స ♦ మాఖ్య కౌముదిబాప
నుర్వీసురధనం బి ♦ నోదయంబు
ద్విజపటలి రుక్మమునకంటె ♦ విషముమేలు
బ్రహ్మపుత్రకు బ్రతికృతి ♦ వరలుగాని
దీని మాన్పంగ భువిమించు ♦ గానమధిప
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 24

సీ॥ నీలాంబరునిగూడి ♦ చాలవేడుకతోడ
విలసిల్లితివిగదా ♦ విశ్వనాథ
పీతాంబరముదాల్చి ♦ ప్రీతితో గొన్నాళ్ళు
క్రీడసల్పితివిగా ♦ కీర్తిశాలి
నరహరివై పృథ్వి ♦ సిరితోను బరతెంచి
యురము జీల్చితివిగా ♦ ధరను దైత్యు
వామనాఖ్యుండవై ♦ వసుమతినంతయు
వాసవుకిచ్చితౌ ♦ వారిజాక్ష
గిరిధరుడవైతివామీద ♦ కేశవాఖ్య
నీలగిరివాస పరమేశ ♦ నిర్వికార
ఘన కృపాసింధుమహాదేవ ♦ కమలనాభ
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 25

సీ॥ జ్ఞానోదయంబుచే ♦ మానునజ్ఞానంబు
హరిదశ్వుచేతమం ♦ చణగుమాడ్కి
భృంగస్వరూప స ♦ ల్లింగ శరీరాఖ్య
సంగరజయరంగ ♦ సన్నుతాంగ
హృదయాంతరంగమై ♦ బదిలంపు హంసనై
విలసిల్లుచుండిన ♦ వేదవేద్య
చంద్రకళాధర ♦ శాశ్వతసన్నామ
రవిశశిలోచన ♦ రాజరాజ
అఖిలచారుగుణాకర ♦ నఘవిదూర
పద్మదళనేత్ర సుపవిత్ర ♦ బ్రహ్మమిత్ర
భక్తజనరక్ష యదురక్ష ♦ బంధమోక్ష
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 26

సీ॥ సాకేతపురికిని ♦ సరియేదిజూచిన
పరిఘులచిత్రంబు ♦ నరయవశమె
ప్రాసాదములసొంపు ♦ బరికింపనెవరికౌ
హరిదశ్వ కిరణము ♦ లందుజొరగ
ప్రాకారములలంబ ♦ మాకాశమునుదాకి
నిలువరించెనుగాద ♦ నేర్పుగలిగి
బురవీథులేవేళ ♦ బాలుపారజూచినన్
కస్తూరి మొదలుగా ♦ ఘనతరముగ
చందనాగరుఘనసార ♦ చారు వివిధ
ధరసుమందార సంపెంగ ♦ వరసుమములు
పరిమళంబులు నిత్యమై ♦ పాదుకొనును
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 27

సీ॥ ఏవంకజూచిన ♦ నావంకహరిదశ్వ
కిరణముల్ గనిపించు ♦ పరిఘులందు
ఏజాడజూచిన ♦ నాజాడ కేగెడి
ద్యుఘృణికాంతిచ్ఛాయ ♦ దౌడరిమేడ

లందునన్ రాజిలు ♦ మందయానలద్యుతుల్
సవితృనితోడుత ♦ సమతనిలచె
నిలసుధాంశుని కళల్ ♦ చెలగికుడ్యములందు
కనుపించె బహుగను ♦ గరముమెరసి
వ్యాళమణివర్గమే సౌధ ♦ పాళిజెక్క
నరయ ప్రతిబింబితంబయ్యె ♦ నాపురమున
చిత్రచారిత్ర నీమహా ♦ చిత్రమహహా
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 28

సీ॥ ఆపురిలోగల్లు ♦ నధికసద్బ్రాహ్మల
సరిలేరుగా బ్రహ్మ ♦ సభలజూడ
నాపట్లమున రాజు ♦ లేపట్లమునజూడ
లేరుగా విలువిద్య ♦ లెక్కసేయ
నారాజధానిలో ♦ నైశ్వర్యములుగల
వైశ్యులన్ బోలిన ♦ వారు లేరు
ఆనగరంబునం ♦ దలరుబ్రాహ్మణసేవ
సలిపెడు శూద్రులె ♦ చ్చటను లేరు
గరిమ వేశ్యలబోలిన ♦ గరిత లెవరు
లేరు చోరులు జారులే ♦ లీలగాన
నరు యిదియంత నీచిత్ర ♦ క్రమముగాదె
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి॥ 29

సీ॥ అలకముల్వాలంబు ♦ లంటకేలనుదిద్ద
అళులు పద్మాననం ♦ బందుబర్వ
భ్రమరపంక్తులుబాప ♦ బరువడిశుకములు
మోవికాంతిగ్రహించ ♦ ప్రమోలకురుకు
చిలుకలదోలంగ ♦ చెలగినేత్రఝషంబు
లకు వియున్నది మను ♦ లోకటవరుగ
మీనముల్ తోలుగగా ♦ మేలతతోరాయు
ఖరకొరుంగులుదన్ను ♦ గదసినిలువ

శంపలనుదోలు చక్రముల్ ♦ సరణినుండు
కుచగిరులుగల్గు కమలతో ♦ క్రీడసల్పు
సుజనమందారభుజగేంద్ర ♦ శయనప్రోవు
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 30

సీ॥ నూపురంబులరవం ♦ బోపజాలకె పృథ్వి
వరధైర్యమునుహూని ♦ వడకెనహహ
కటకఘోషంబుచే ♦ గంపంబుధరగుందె
ఘనహారములుచంద్ర ♦ కాంతిజెందె
మేఖలసరములు ♦ మెరుగుకాంతులుబర్వ
కటిభాగమెల్లను ♦ గ్రమ్మి మరియు
కర్ణికాలంకారి ♦ వర్ణనల్ దిలకింప
నాదిశేషునకైన ♦ నలవియగునె
గరిమెముక్తావళీదండ ♦ కరిముమెరయ
వరలలాటికధరియించి ♦ వామభాగ
మందుగూర్చున్న శ్రీనాథ ♦ ముందుప్రోవు
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 31

సీ॥ ఏవెల్గుగనుగొన్న ♦ నీవెలుగకుబోల
గలదశశినేత్ర ♦ కమలగాత్ర
ఏనామమునువిన్న ♦ నీనామతుల్యము
కేమున్నదేచూడ ♦ నిందిరేశ
ఏమూర్తిగనుగొన్న ♦ నీమూర్తితోసరి
వచ్చునే కాంచగ ♦ వసుధలోన
ఏధ్యానమునను్న ♦ నీధ్యానమునకీడు
త్ర్యస్థలినిన్ లేదె ♦ కమలనాభ
ఎచటగూర్చున్న నిలుచున్న ♦ నెట్టులున్న
నడుచుచుండిన నీచింత ♦ సునమ్రభావ
మునను వినుతించువారికే ♦ దనరుముక్తి
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 32

సీ॥ ఉత్తమజన్మంబు ♦ లోగిపుట్టెనొకమూల
దుర్జాతికులులంత ♦ దోడరినారు
మీమాంసకులుక్షితి ♦ మెదలకనున్నారు
ఛండాలజాతకుల్ ♦ నిండినారు
వేదపాఠకులంత ♦ వెలవెలబోయిరి
వేదబాహ్యులునెల్ల ♦ వెలసినారు
పటుకవీశ్వరులెల్ల ♦ నెటులకోజనినారు
కుకవిజనంబులు ♦ గూడినారు

పరమసాధులు చింతల ♦ బరగినారు
యశవిహీనులు ధరనల ♦ రారినారు
కలియుగాశ్చర్యమిదియౌను ♦ కంతుజనక
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 33

సీ॥ జన్మమెత్తుటయు నీ ♦ జగతిలో దుఃఖంబు
బరునడి ముదిమియే ♦ బరమదుఃఖ
మామీద జాయతో ♦ నలరుటెంకొకదుఃఖ
మవనిమరియు మరి ♦ నణగిమరియు
నిరతిసంసార సా ♦ గరములోపలజిక్కు
బడుటయు నొకదుఃఖ ♦ భరము క్షీర
వారిరాశిశయాన ♦ నీరజభూషితా
బాలగోపాల శ్రీ ♦ లోల నీదు

హాజ్ఞచే నిట్లులోకంబు ♦ లలరవలసె
జాగ్రతను దాను దెలివిచే ♦ జగమునందు
దెలియువారలు గణ్యులు ♦ దేవదేవ
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి॥ 34

సీ॥ తల్లిదండ్రులునాస్తి ♦ తత్సోదరులునాస్తి
బంధుజాలమునాస్తి ♦ భ్రమలునాస్తి
అర్థంబు మరినాస్తి ♦ యారామములునాస్తి
సకలలోకాలోక ♦ సమితినాస్తి

విభవంబులును నాస్తి ♦ విషయంబులును నాస్తి
జంగమంబులు నాస్తి ♦ జగము నాస్తి
స్థావరంబులు నాస్తి ♦ స్థాణురుద్రులు నాస్తి
వేదంబులును నాస్తి ♦ వేధ నాస్తి
సరయ లేదంత్రపు జాగ్రత ♦ యందు నాస్తి
బాలుల మత్స్యంబు సందుండు ♦ పూర్ణతేజ
ముదయొకటిగాక తక్కిన ♦ వన్ని నాస్తి
చక్రధారీ శ్రితమనోజ ♦ జయవిహారి॥ 35

సీ॥ ప్రాణంబులు మించి ♦ సద్భక్తి చెడగొట్టి
పోరుత దేహంబు ♦ [illegible]చ్చిమిగుల
ఘనజ్ఞానరత్నంబు ♦ గొనిపోవగా నుండ్రు
నీవు జాగ్రతగలి ♦ నిల్పుకొనవె
[illegible] చేతురుగను ♦ నఖిలకర్మలొనర్చి
బంధాళిలో చిక్కి ♦ [illegible]
[illegible]గాయువు ♦ నుర్వ్యక్షణంబులు
పోవుచుండును సుమ ♦ [illegible]నరత్న

సీ॥ [illegible]యవిదళించి యొకనే ♦ మదిని [illegible]
పుట్టుగిట్టులు లేకుండ ♦ పూర్ణబోధ
చెల్ప సాలోక్యమీయనే ♦ దీనరక్ష
చక్రధారీ శ్రితమనోజ ♦ జయవిహారి. 36

సీ॥ భగవద్గుణంబులుగాన ♦ బుధుల సద్వాక్యము
లోత్రంబులకు మహా ♦ శోధనములు
బహుజన్మపాపము ♦ లబ్బయుగా హరినీదు
సంకీర్తనామృతా ♦ స్వాదనమున
భయదీయ[illegible] మొ ♦ బ్బంగినేట [illegible]విసోక
భవబంధములు పటా ♦ పంచలగును
ఘనశేషశయన నీ ♦ కమనీయరూపంబు
కన్నులజూచిన ♦ కలుషమడగు

గార వస్త్రంబు దాల్చిన ♦ కమలనాభ
వనజభవు గన్నతండ్రి నా ♦ వాంఛ దీర్పు
రామ తారక విద్య చే ♦ రాత్రిబగలు
చక్రధారి శ్రిత మనోజ్ఞ ♦ జయవిహారి. 37

సీ॥ భద్రాద్రివాస నీ ♦ భక్తిసల్పెద నేడు
ధాత్రిలో బహు పుష్ప ♦ దామములను
లక్ష్మీ రాజ సరసి ♦ నక్షీణ ఘనపూజ
విరజాజి పూలతో ♦ సరిగె జేతు
భగవంతుడా నిన్ను ♦ భవలోన నుతియింతు
మల్లెపువ్వుల పూజ ♦ మరియొనర్తు
శ్రీ రాఘవున్ను పూజింతు ♦ సమ్యగ్యశోధర
మోదనపూజ చే ♦ మునక జేతు
సర్వ కుసుమముల గల్పించి ♦ సతతము మనసు
భూమిజా నాధ నన్ను ♦ బ్రోవ కవిడ
అలక చేలును [illegible] నవే ♦ దామ మహాత్మ
చక్రధారి శ్రిత మనోజ్ఞ ♦ జయవిహారి. 38

౦. [illegible] ప్రమాదీ లో ♦ నీర మొప్పారుచునుండ
కుసుమాకరము నెల ♦ కోమలపు మొగ్గలు
[illegible] ర్వపక్షములోన ♦ బుధ్యాము శ్రీరామ
పుట్టిన వేడుక జూడ ♦ నవనియందు
భద్రాద్రి [illegible] నీకు ♦ బల్మారు దర్శింప
స్వామిలో లేనట్టి ♦ ప్రజలు వెడలి
గౌతమీ స్నాన [illegible] ♦ గడ నేరి సుస్థిర
సతీ వధూటులతో ♦ జేరియున్న
శ్రీరామచంద్ర నీకు ♦ ప్రీతిగా పూజించి
భరతాది ముఖ్యుల ♦ ప్రస్తుతించి
చిత్రకూటాద్రి కరుదెంచి ♦ చిత్రతరము
లయిన యుపచారములు [illegible] ♦ యొనరించు [illegible]

నత్తురా దేవ నీపాద ♦ పద్మ చింత
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 39

సీ. గోవిందరాజులు ♦ గొలుచుచు నిద్రించె
కొలపాత్రతల జేర్చి ♦ కొండయందు
వరదరాజస్వామి ♦ బరువడి గూర్చుండె
భక్తులు గొలువంగ ♦ భద్రగిరిని
శ్రీరంగనాయకుల్ ♦ చేరి శైలమునందు
సుస్థిరంబుగనుండె ♦ శుభము లొసగ
పార్వతీనాథుండు ♦ ప్రమథ గణాళితో
వేంచేసియుండె బల్ ♦ వేడ్కగలిగి
తగిన దేవతలందరా ♦ స్థానమునను
నొప్పుచుందురుగద కృత ♦ యుగమునందు
అహాహా కలియుగ వైకుంఠ ♦ మయ్యె నేడు
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 40

సీ. రామదాసునకు మేల్ ♦ రంజిల్లగ నొసంగ
నిచ్చిన చోటిదే ♦ యినకులేశ
హరిదాసు లేవేళ ♦ నాశిలోచ్ఛ్రయమందు
తపము సల్పెదరుగా ♦ తథ్యముగను
త్రిదివవాసులువచ్చి ♦ దీర్థముల్ దగనాడి
నిలచిన క్ష్మాభృత్తు ♦ నెలవునదియె
తూము నృసింహుని ♦ జాములో కైవల్య
మును జేర్చితీనగం ♦ బుననుగాదె
పరమపుణ్యాత్ము లాయద్రి ♦ భాగమందు
జన్మములుజేసి చనినట్టి ♦ శైలమదియె
దరమె వర్ణింప బ్రహ్మకేన్ ♦ ధరణిలోన
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 41

సీ. దశరథ సుతుడవై ♦ దండ్రి పంపున నేగి
నీపత్ని సౌమిత్రి ♦ నిన్నుగొలువ

దండకాటవిలోన ♦ నుండగానొక్క నా
    ణావనంబును బాసి ♦ యనుజుతోడ
జనుచు నాత్రోవలో ♦ ఘనమైనశిలజూచి
    దానిపై గూర్చుండి ♦ తన్వినీవు
యాయాసమంతయు ♦ నల్లనదీర్చుకర
    పాషాణమునుజూచి ♦ పలికితీవు
నీవలనమాకు సౌఖ్యంబు ♦ నెగడెనిపుడు
నీకు వరమిచ్చెదము మేము ♦ ప్రాకటగతి
మేలు చేసితివనిచాల ♦ ముదముగనవె
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 42

సీ॥ చిరకాలమున నీవు ♦ శిలరూపమును బాసి
    మేరువ దేవికి ♦ మేరువకును
పుత్రుండవై పుట్టి ♦ పుడమిలో మిగులంగ
    శిలరూపధారివై ♦ చెలగుమనుచు
నల రామదేవుండు ♦ నానతిచ్చియు నరుగ
    నారీతి బహుకాల ♦ మరుగనతని
మేరువదేవికి ♦ మేరువాహ్వయునకు
    భద్రుండుగాబుట్టి ♦ భాసురముగ
తొల్లి జ్ఞానంబునన్ జేసి ♦ మొల్లమిగను
దాశరథిగూర్చి తగువేడ్క ♦ తపమొనర్ప
వార్త వినివచ్చి తౌరమేల్ ♦ వాసుదేవ
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 43

సీ॥ భద్రునకెదురుగా ♦ బహువేగమున నీవు
    నీతమ్ముడును సీత ♦ ప్రీతినేగి
భద్రునిచేతను ♦ బహుమొక్కులనుగొని
    కోర్కెలిచ్చెదనన్న ♦ కోరెనతడు
శ్రీరమానాయక ♦ శ్రీ గౌరిపతిమిత్ర
    సింధుకన్యాలోల ♦ చిత్కళేశ

శ్రీ వనజాక్షునా ♦ శిరమునందునసొం
లక్ష్మణాయుతుడవై ♦ లలినసింపు
మింతకిఁ డుటను వరమొల్ల ♦ నినను సేశ
ననినయాగాకి ననిపల్కి ♦ సత్యఘనుడ
మరియు వినుమని నింకొక్క ♦ మాటచెప్పె
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 44

సీ. కల్పాంతమునసీవు ♦ కిరమొప్పగాయును
గ్రహమున ఘనశిలా ♦ కారముననె
జడరూపమునుమాని ♦ చయ్యన ప్రకటంబు
మందిరంబును జేరి ♦ సుమ్ముగనియు
నుండాక నీవును ♦ నలసూర్యచంద్రులు
నుర్వ్యయాకాశంబు ♦ నుడుగణంబు
లున్నంతకాలంబు ♦ యురుభక్తవాముగాల్పి
యున్న నిన్ను నుజూచి ♦ యుర్విజనులు
బొందగలరియ్య శుభములు ♦ పొందుగాను
భానువారంబు నినుజూచి ♦ ప్రణుతిసలిపి
మొక్కులిడినట్టి వారికే ♦ మోక్షమునపు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 45

సీ. భద్రుడ నీ కోర్కె ♦ భద్రంబు దెల్పెద
నాకాశగంగ ని ♦ య్యవనిపైకి
తెచ్చినపూండ్ల్కిని ♦ తివిరిభగీరథు
సహ్యాపులయాంచల ♦ శైల సానుశృ
ములయందు బారిన ♦ ముఖ్యగౌతమినది
స్థిరభక్తదెచ్చు ♦ స్థిరుడుగాను
మాహాత్వయునకు ధాత్రి ♦ నలగౌతమియనంగ
పేరువహించె సం ♦ ప్రీతిదనర
సకలపాపంబు హరియింప ♦ సజ్జనముల
సరవివిరజాపదంబని ♦ సాటిరిలను

సిదిమహా ధన్యమంత్ర వ ♦ హీనధృతిని
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ సాయపిహారి. 46
ఉత్కృష్టమూర్తి ♦ నున్న భద్రుండని
శ్రీ మున సౌమిత్రి ♦ సీతనేను
సాపసింపనందున ♦ నెల వ్రుంద [illegible]
మీదియని వాడిరి ♦ యిలనుజనులు
కేశవుని శపమును ♦ చెలగిచేయగ బూని
యుపచార హోమంబు ♦ నందొనర్చ
పంగున నలననుగా [illegible] ♦ యగ్నిగుండంబున
బానిగ [illegible] ♦ బంధురముగ
నట్టి యుత్సవములచే ♦ నవనిజనులు
నాన మొనరించి సంతత ♦ సకలభవము
లపహరించును భద్రుడా ♦ యన వినాడు
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ సాయపిహారి. 47
[illegible] ♦ [illegible] పై తపమును
బాగుగా సలిపియు ♦ [illegible]
[illegible] ♦ ఘనముగా నిర్మించి
దానిలోపలనుండి ♦ [illegible]
[illegible] ♦ చెలగి [illegible]
[illegible] యుదకమ్ము ♦ [illegible]
[illegible] మ్ముగా ♦ చెలువారి బరువడి
స్వర్ణవాహము రీతి ♦ నాగినడ[illegible]
[illegible] ♦ గమమునంగి
బరిగె [illegible] విహరించును ♦ బాలకులును
[illegible] ముక్తి ♦ కాంతయును నె
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ సాయపిహారి. 48
[illegible] శ్రీనిచ్చిన ♦ నలకు చెలువనకును
సిరులిచ్చి నది నిజం ♦ బురుగుణాఢ్య
[illegible] బాపిన ♦ నలగ [illegible] దునిగాచి
నది నిక్కమని యెంతు ♦ నమల చరిత

నాయపరాధంబు ♦ నయముగా క్షమియించ
గయుని రక్షించుట ♦ గడుధృవంబు
నాకు సన్మోక్షంబు ♦ నీకనొసంగిన
నాజటాయువు బ్రోచి ♦ నది యదార్థ
మని యెరింగెద మహిలోన ♦ నంతమూర్తి
నరగదూషణభూషణ ♦ నిరసనములు
తనువునకుగాని చూడ నా ♦ త్మకును లేవు
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 49

సీ. వీడటే విజయుని ♦ తొడరిసారథిజేసి
పుడమినిప్పించిన ♦ పుణ్యమూర్తి
వీడటే చెరసాల ♦ లోడాగునృపతుల
విడిపించి తెచ్చిన ♦ విక్రముండు
వీడటే కంసుని ♦ విదళించి తనతల్లి
దండ్రి సంకెళలూడ్చు ♦ ధార్మికుండు
వీడటేపాకారి ♦ విక్రమంబునణంచి
పారిజాతముగొన్న ♦ పావనుండు
వీనిగన నట్టి జన్మంబు ♦ వృథయగాదె
వీనికథలాలకించని ♦ వీనులేల
ననిస్మరించరె మునునిన్ను ♦ నతివలెల్ల
చక్రధారి శ్రిత మనోజ్ఞ ♦ జయవిహారి. 50

సీ. నీమహత్మ్యము రుక్మి ♦ ణీదేవి యెరిగియు
నిక బరిణయమాడె ♦ నిరతినూని
నీవిశేష గుణాదు ♦ లేమి యెరుంగక
శిశుపాలు డొక్క గుద్దు ♦ చేతజచ్చె
నినుదూరి రుక్మియు ♦ ఘన పరాభవమును
బొందడే ధాత్రిలో ♦ బుణ్యచరిత
నీదివ్యమూర్తిని ♦ నిత్యమ్ము బూజించి
వినుతు డక్రూరుండు ♦ విజయమొందె

నీకు నుపకారములు జేసి ♦ వీఁకఁ దైత్యు
లవనిఁగూలిరి మీచక్ర ♦ హరినినరయ
కొరతలుండునె నీభక్త ♦ కోటికెపుడు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 51

సీ॥ అంబరీషుఁడొనర్చి ♦ నట్టిద్వాదశివిందు
గుడువదూర్వాసుండు ♦ గొమరుమిగుల
జనుదెంచఁగనిరాజు ♦ వినయంబుగను మ్రొక్కి
స్నానంబొనర్చుము ♦ స్వామితాము
పారణకాలంబు ♦ పరగమించఁగఁగూడ
దదినావ్రతంబాట ♦ నయ్య లేచి
త్వరగ వేంచేయుఁడు ♦ వరమునీశ్వరయన
నౌఁగాకయని నేగి ♦ యలజలంబు
నందుమ్రుంకియు రాకున్న ♦ నచటిబుధులు
మునివరేణ్యుఁడు రాఁడయ్యె ♦ ముఖ్యసమయ
మయ్యె తులసీజలంబుల ♦ ననఘనీవు
గొనినదోసములేదన ♦ గ్రోలెనృపుఁడు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 52

సీ॥ దూర్వాసుఁడదియంత ♦ తోరమ్ముగ నెరిగి
జలములలోనుండి ♦ చనిరయమున
నాకుబెట్టకనీవు ♦ నరనాథగుడిచితి
విదెజూడుచూపెద ♦ నీక్షణమున
ననిశక్తినిపిన ♦ నతఁడు శ్రీహరియంచు
మొరలిడ నీ చక్ర ♦ మును బనుపఁగ
తపసిభయంబంది ♦ తగవుగాబ్రహ్మకు
వినుపింప నాతండు ♦ విష్ణుచక్ర
మిపుడుదర మెకొ మంటింప ♦ తపసిధీర
యంబరీషుని కడకేగు ♦ మతఁడునిన్ను
గావఁగలఁడనజ నెన్నృపు ♦ కడకుమౌని
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 53

సీ॥ ఓయంబరీషసీ ♦ యొక్కనిసద్భక్తి
నెరుగకే జేసితి ♦ విహితపనియు
నాతప్పు క్షమియించి ♦ నగధరుచక్రంబు
నాపైకి రాకుండ ♦ నాపివేయు
మన నంబరీషుడు ♦ మనమున హరిగూర్చి
కావవేయని వేడి ♦ కమురయమున
పాంచజన్యమనీకు ♦ పరగ మ్రొక్కెదగాని
ఋషిచెంత కేగకు ♦ రూక్షిననుచు
తాపసోత్తముడప్పుడు ♦ తతసుభక్తి
బలుకగావిని దుర్వాస ♦ భవ్యమాని
సంతసించుచు తనఘనా ♦ శ్రమము జేరె
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 54

సీ॥ సభలోన ద్రౌపది ♦ సద్వేణి చేబట్టి
యీడ్చు దుశ్శాసనుం ♦ డేమియయ్యె
గోష్పాదమంతటి ♦ గోత్రంబునివ్వక
ధార్తరాష్ట్రుండేమి ♦ ధరణినేలె
కీచకాధముడిది ♦ నీచమనుకొనక
సత్సాధ్విగోరియే ♦ సరణియయ్యె
వృపపాండవులజంపి ♦ యుద్వేసశ్వత్థాము
డెట్టిదుర్గతినొందె ♦ యెచటికరిగె
మానధనులైననేమి దు ♦ ర్మార్గమునను
కర్మగతి నిట్టులెరిగా ♦ కనుగొనంగ
దేవ శ్రీదేవదేవ యో ♦ దివ్యభావ
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 55

సీ॥ పురుహూతుగర్వంబు ♦ త్వరగా నణచిపుచ్చి
గోత్రంబునేలిన ♦ గుణిపిగాడె
బరమేష్ఠిరాజసం ♦ బురువడినణగింప
గోపాలగోవుల ♦ గూర్చలేదె

కాళింగుగర్వంబు ♦ గడియలో హరియించి
మరిసాగరము చేర్చ ♦ మనుప లేదె
సంతాపమొనరించు ♦ సకలదుర్మార్గుల
సందరనచ్చట ♦ నణచ లేదె.
వరదనీయందె గురిగల్గు ♦ వారలయిన
జనకజాభీష్మ ఘనకృష్ణ ♦ చాముసరుల
కడురయంబున దరిజేర్చ ♦ గావ లేదె
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 56

సీ॥ బాల్యమునుంచియు ♦ భక్తి నియుంచుచు
ప్రహ్లాదు నేలిన ♦ పరమపురుష
బాల్యమిత్రుండన ♦ బరగుకుచేలుని
వాంఛలీడేర్చిన ♦ వారిజాక్ష
బంధుడుసఖుడునై ♦ బరగెడునర్జును
ననియందు గెల్వజేసిన మహాత్మ
శరణన్నయంతనే ♦ వరవిభీషణునకు
లంకనొసంగిన ♦ లలితరూప
అగ్రజునిగోడి నీ యందు ♦ నాశ్రయించు
నర్కసుతుగాచినట్టి మ ♦ హానుభావ
మరియు నీ మహిమము నెన్న ♦ మాకుదరమె
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 57

సీ॥ నారదుశాపంబు ♦ ననుకుబేరుని సుతుల్
మద్దులై పడియుండ ♦ మహినిజూచి
కృష్ణమూర్త్యాఖ్యచే ♦ నష్టమసుతుడవై
తల్లి నిర్గోటికి ♦ దగనుగట్ట
నదినీడ్చి మద్దుల ♦ గదిసినమాత్రాన
మద్దులందునగల ♦ మానివరుల
ప్రణతులు గైకొని ♦ పరగశాపవిమోచ
నంబానర్చితివౌర ♦ నాగశయన

దేవ నీ చిహ్నలన్నియుఁ ♦ దెలియవశమె
బాలుఁడవె నీవె బరికింప ♦ బ్రహ్మదక్క
నితరులకెపుగి శక్యమే ♦ యిద్ధతేజ
చక్రధారి శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 58

సీ. సగరపుత్రులుచాల ♦ జగదపకారులై
సవనాశ్వము నెవండు ♦ సంగ్రహింప
సరువదివేల వా ♦ రందరు మడిసియా
భూమియూకాశంబు ♦ బూసగ వెదకి
యశ్వంబుగానక ♦ నంతటభూమిని
పాతాళమునకు ద్ర ♦ వ్వంగనచట
యున్మీలితాక్షుడై ♦ యొకముని గూర్చుండి
పరికించినాతని ♦ పజ్జనున్న
గుఱ్ఱమునుజూచి యీతడె ♦ గొనెనటంచు
కపిలమునియని దెలియక ♦ క్రమముదప్ప
గాను భస్మంబుజేసితౌ ♦ గమలనాభ
చక్రధారి శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 59

సీ॥ సంపన్నుడయిన రా ♦ క్షసుడు పౌలస్త్యుండు
నిరవ్రెంద సురలకు ♦ నెగ్గుసల్పు
చున్నవార్తలు విని ♦ క్రన్నన రక్షింప
దితిజుల శిక్షింప ♦ దేవనీవు
రామాకృతిధరించి ♦ రయమున నిద్ధాత్రి
పుత్రమిత్రభ్రాతృ ♦ భూతియుతము
లయిన బలముగల ♦ యాదురాగతునీచు
జంపిరాజ్యము నను ♦ జన్మనకిడి
భూమిలో పెక్కు వేలేండ్లు ♦ బొల్పుమీఱ
త్రిదివవాసుల రక్షించ ♦ దివ్యముగను
జానకీపతివై వేడ్క ♦ జగతిబ్రోచు
చక్రధారి శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 60

సీ. లక్ష్మీశనీనాభి ♦ లలితమౌ పద్మసం
భవుడైన బ్రహ్మనిక్ ♦ భద్రముగను
పరికించిగానక ♦ బలిపాదము నొందు
చుండగా మరినీవు ♦ చూడ్కులకును
గోచరంబునుగాక ♦ గొమరొప్ప దశదిశల్
గంభీరనాదముల్ ♦ గడలుకొనగ
వినవాయి కుల్లాయా ♦ విశ్వంబునకునిన్ను
సృష్టికర్తను జేతు ♦ స్థిరముగాను
గానవాయాజ్ఞనూనుము ♦ క.. లగర్భ
జంతువుల జేయు చుండు మీా ♦ జగతియందు
ప్రాణుల సృజించుచుండు ప్ర ♦ పంచమందు
నీకుజయమగునని పల్కు ♦ నీరజాక్ష
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 61
సీ॥ కరిరాజువరద నీ ♦ చరిత నెరుంగక
ధాతసృష్టియొనర్చె ♦ భూతములను
ముచికుందవరదనీ ♦ రుచితోటి సరిరాక
కుముదవైరినభంబు ♦ గూడియుండె
కందర్పజనక నీ ♦ సుందరంబునుబోల
కను రతీపతిబోమె ♦ కాయముడిగి
సిరినాథనీకీర్తి ♦ సరిబోలజాలక
చందురుండు కళంక ♦ సహితుడయ్యె
యుదధి నీగుణములకును ♦ యోడిపోయె
నగము నీ ధైర్యమునకును ♦ నోగిలెనహాహా
మరియు నీయోర్పునకుధాత్రి ♦ మట్టియయ్యె
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 62
సీ॥ సోమకాసురుద్రుంచి ♦ శోధించి వేదము
లజునకునిచ్చిన ♦ యాదిదేవ
గోత్రంబు మునిగిన ♦ గొమరొప్ప జలనిధి
లోపెకినెత్తిన ♦ లోకవంద్య

దితిసుతుహరియించి ♦ తివిరిభూచక్రంబు
పాదుగా నిల్పిన ♦ పద్మనాభ
కనకకశ్యపుగూల్చి ♦ కరమొప్పప్రహ్లాదు
గాచిన నృహరివే ♦ ఘనముకుంద
వామనుడయ్యు బలియొద్ద ♦ వసుధగొనిన
వాడవేరామ శ్రీరాము ♦ బారిబడిన
దాశరథిన్నలివౌగదే ♦ దానవారి
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 63

సీ॥ గోపాలకుల యిండ్ల ♦ కును గొబ్బునను నేగి
బలకృష్ణమూర్తులై ♦ బరగినారు
నందయశోదల ♦ మందిరమ్ముల వెన్న
ముద్దలన్నియు మ్రింగి ♦ మురిసినారు
గోష్టమూలనుజొచ్చి ♦ గోవులన్నిటిగాంచ
గోపకాంతలచెల్మి ♦ గోరినారు
మధురాపురికి నేగి ♦ మాయచే కంసాది
దుష్టులనందరి ♦ ద్రుంచినారు
ధర్మమార్గములొనరించి ♦ దనరినారు
సాధుబాధల దీర్చగా ♦ జాలినారు
ధరనుభారంబు హరియించి ♦ వరలినారు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 64

సీ॥ పరమేష్టివరముచే ♦ బరగ శ్రీకౌసల్య
పుత్రరత్నంబవై ♦ భూతలమున
వరయశ్వమేధముల్ ♦ వరుసగాగావించి
భూరిదానములిడి ♦ భూసురులకు
శత్రుఘ్నభరత ల ♦ క్ష్మణసోదరత్రయ
చేతదిగ్విజయంబు ♦ జెందిమిగుల
పూర్వరాజులబోలి ♦ సర్వకాలముక్ష్మోణి
నీవయేలితివిబల్ ♦ నేర్పుమీర

వరవసిష్ఠాదులెల్లను ♦ వచ్చిగొలువ
రాజసూయాధ్వరంబును ♦ రమణతోడ
జేసితివిగద శ్రీరామ ♦ చిత్రకామ
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 65

సీ॥ మానవాకృతితోడ ♦ గానలోవిహరించి
దానవానీకమ్ము ♦ దరిమినావు
భువిపదునొక్కటి ♦ బొసగినవేలేండ్లు
బరిపాలనముతోడ ♦ బ్రబలినావు
బాల్యమునుండియు ♦ బల్మి చేష్టలనొప్పి
భాసురాకృతుడవై ♦ పరగినావు
కౌమారముననుండి ♦ కడుయుక్తులను నేర్చి
బ్రహ్మాదులను మించి ♦ పరగినావు
ధర నెన్నగొన్నాళ్ళు ♦ వరసతీమణిగూడి
లవకుశులనుగని ♦ లలితవిధుల
తల్లులందున పరిచర్య ♦ దప్పకేపుడు
వర్ధిలగజేసితౌగదే ♦ వారిజాక్ష
లోకనాథుడవై కీర్తు ♦ లొందినావు
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 66

సీ॥ శ్రీహరిపాద సం ♦ సేవ లేమారడు
జీవవస్తువులు త్య ♦ జించుగాని
వరవైష్ణవుని భక్తి ♦ మరువకుండునుగాని
దేవేంద్రుపదవి కే ♦ తెంచనడు
కోమలాంగునితోడ ♦ గూడియుండునుగాని
కుజనుల చెల్మిని ♦ గోరబోడు
జలజాక్షుపదచింత ♦ జెలగిజేయునుగాని
యన్యవిషయముల ♦ కరుగబోడు
మధురిపునితోడి మాటాడి ♦ మరలుగాని
మానవులతోడ మాటాడ ♦ మనసుగొనడు

అలవియే దెల్ప ప్రహ్లాదు ♦ నతులకథలు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 67

సీ॥ తనలోనె హరిజూచి ♦ దరహాసమును జెందు
హరియందె జగమున్న ♦ దనితలంచు
తనలోనె సిరినాథు ♦ దగవసింపగజూచు
దనయందె సర్వంబు ♦ దానుమరచు
తనలోపలనె చక్ర ♦ ధారియుండుటజూచు
తనయస్థిరత నెంచు ♦ మనమునందు
దనుజారితనయందె ♦ దాగియుండుటజూచు
దనుజారితానేక ♦ మనితలంచు

వస్తుభేదంబు లేదని ♦ బ'
నట్టిప్రహ్లాదు బ్రోచుట ♦ యతిశయంబె
కొరిన్నవిల్కాని గన్నయ్య ♦ నన్నుబ్రోవు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 68

సీ॥ హరినీకు పాన్పగు ♦ నాదిశేషుడుసదా
గాలినేభక్షించి ♦ గడుపుచుండు
సర్వేశనీకుల ♦ సద్వాహనంబైన
పన్నగారి మెసవు ♦ పన్నగముల
బరువడి నీ పుత్రు ♦ డురుసృష్టి యొనరించి
తరుగు లేకుండడే ♦ ధనమునకును
నీకాంత శ్రీలక్ష్మి ♦ నిరతంబువరుసగా
దినము పేరంటంబు ♦ దిరుగలేదె

నీదుమనమందు చరియించు ♦ నెరిజగంబు
నీకు కేఖర్చు లేదయ్యో ♦ నిత్యమనని
నీవు భక్తులయిండ్లలో ♦ నిలతువెపుడు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 69

సీ॥ ఖర్చుగలాడవే ♦ కమలాక్షయొకతరి
బ్రహ్మాండములకును ♦ బ్రభుడవౌట
పరివారమునకును ♦ బట్టను బహువిత్త
మిలవిప్రులకు దక్షి ♦ ణలనొసంగ
గనుజాలెదవు ధాత్రి ♦ గణుతింపచతురంగ
బలములకేట్టు ♦ బహుధనంబు
అర్థజనావళి ♦ యతిశయముగవేడ
నర్థమంతయునిత్తు ♦ వపుడెదేవ
సంశయింపవుసత్కృపా ♦ శాలివౌట
కొరతలున్నవె నీభక్త ♦ కోటికెల్ల
ధనపతివిగాదె లక్ష్మిదా ♦ పునను వేదె
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 70

సీ॥ నరనాథ నీనామ ♦ స్మరణకు మిగిలిన
దేమున్నదే జూడ ♦ నింపుగాను
పరమేశ నీపాద ♦ పద్మంబులర్చించు
పదవికన్నను మిన్న ♦ పదవియేది
శ్రీచిత్తచోర నీ ♦ చెల్మికన్నను ధాత్రి
వేరెమేలగు చెల్మి ♦ వెదుకనేది
మాధవనీకథా ♦ మాధుర్యమును గ్రోలు
సాధనంబేదియ ♦ నాథనాథ
స్వర్గఫలరసవర్గంబు ♦ సమముగావు
విమలచరిత భవత్పదా ♦ బ్జమధురిమకు
హస్తిమశకాంతరంబని ♦ యనగవచ్చు
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 71

సీ॥ దురితాటవులకాల్చ ♦ నిరతంబునీసేవ
కన్నను మరియేది ♦ కమలనయన
విషయాగ్ని కీలలు ♦ విరుగజేయుటకును
మిథ్యాసకును వేరు ♦ మిగులగలదె

కలుషాబ్ధి తరియింప ♦ గమల నేత్రా భవ
న్నామామృతసుకంటు ♦ నావ యోచి
చటులాంధకారంబు ♦ సమయించుటకు జూడ
సూర్య భక్తికంటును ♦ మిగుల నేరి

పరుసమును సోకునినుమున ♦ బంగరుచుండు
మలినమును లేనిమదిమూఢ్య ♦ మనుజనాథ
నిన్ను సేవింపనాగిపి ♦ నెగడుసనసి
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ దయవిహారి. 72

సీ॥ అంబుదోదకముల ♦ ననుభవించుచు నుండు
చాతకములుగనే ♦ చోడులకును
అలపూతఫలరసం ♦ బనుభవించెడి పన్న
గమ్ము లుణ్మ్రాగెల ♦ కడచె జనునె
స్వాదురసాస్త్ర ♦ [illegible]
కేకలా విసబోన ♦ [illegible] కంపము.
హస్తి సత్కుంభస్థ ♦ లామిషాహారికే
సరి శుని మాంసంబు ♦ [illegible]గదినుసు
వరదయాకర నీమీద ♦ వాంఛగలుగు
నరులు సస్వంబులకు నెట్టు ♦ [illegible]
జానకీచిత్త పద్మ సం ♦ చార [illegible]
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ దయవిహారి. 73

సీ॥ జనన ప్రభృతియు నీ ♦ జగతిలో నీభక్తి
సలుపను ప్రహ్లాదు ♦ సాటిగాను
అతిథిధర్మము నుంచి ♦ యనిశంబు నినుగొల్వ
పాపనిలో నేను ♦ పాటిగాను
నీ కావ్యమును కూని ♦ నిర్వహించను నేను
విమలుడౌ సుగ్రీవు ♦ సముడగాను
నీతోడ చెల్మిని ♦ నెనరుంచి జేయను
ఫల్గునితో సరి ♦ వాడగాను

కఠినచిత్తుండ కలుషుండ • కడు జడుండ
విషయములయందు మానసము • విడనివాడ
నిన్నియును బాయుచున్నాఁడ • యిందిరేశ
చక్రధారీ శితమనోజ్ఞ • చయవిహారీ. 74

సీ॥ శరధిబంధన రామ • కరిరక్షక రామ
ప్రాణావహార రామ • పుణ్యనామ
వాలిసంహార రామ • [illegible] రామ
[illegible] రామ • ఖలవిరామ
సంగరజయ రామ • [illegible] రామ
సాకేతపుర రామ • స్వామి రామ
జగదీశసద్ధామ • [illegible] రామ
ఘనజలదశ్యామ • ఘనసుధామ
ధరణిసుతారామ దశరథ • [illegible]
చాపగర్వ [illegible] • [illegible]
జానకీరామ [illegible] • [illegible] రామ
చక్రధారీ శితమనోజ్ఞ • చయవిహారీ. [illegible]

సీ॥ పుష్పావచయమును • [illegible]
[illegible] • [illegible]
[illegible] • [illegible]
[illegible] • [illegible]
[illegible] • [illegible]
నవివేకు [illegible] • [illegible]
పద్మసీనతిపొందు • పాంచాలులకుగాక
మందబుద్ధులకట్లు • [illegible]
రాజసభలకు దుర్మతుల్ • రాకయున్న
కరణి మీపూజగాంతురే • కతనులవని
స్థిరశుభాకార వైకుంఠ • పురవిహార
చక్రధారీ శితమనోజ్ఞ • చయవిహారీ. 76

సీ. వాగ్విభూషణమన ♦ వర్ణించిపలుకుట
శ్రోత్రభూషణమన ♦ సొంపువినుట
హస్తభూషణమన ♦ కర్చనల్ సేయుట
చక్షుభూషణమన ♦ చెలగగనుట
ఆత్మభూషణమన ♦ నానంద మొందుట
శీర్షభూషణమన ♦ సిరతమనుట
చరణభూషణమన ♦ సరగసుస్థానంబు
నకు ప్రదక్షిణమగు ♦ సకలవిధుల
విషయభూషణములనంగ ♦ నిందికేశ
యుతి భూషణచయముల ♦ నెందుబోల
గలవు జగతియు మరియునే ♦ కరణిజూడ
చక్రధారీశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 77

సీ. శర్కరరసమును ♦ చాలబోసియు పెంచ
విషమువిడనుగ ముష్టి ♦ విద్రుమమును
క్షీరసాగరములో ♦ చెలగికాకము ముంచ
ధవళంబు లెక్కకు ♦ దసరనగునె
కస్తూరిగంధంబు ♦ కడుపడసిలనా
వృశ్చిక గరళంబు ♦ విరిగిబోనె
వెదురుబద్దలతోడ ♦ కుదియించికట్టిన
శ్వానవాలంబుతా ♦ చక్కనౌనె
మంచిమార్గంబు తెల్సిన ♦ మహిని దెల్ప
నడవిమూఢున కివియేల ♦ ననిహసించు
వాని వానికి జతగూడ ♦ నౌనుగాక
చక్రధారీశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 78

సీ॥ సుఖదుఃఖములరెంటి ♦ చొరవును దెలియక
గొనకొని జరిపితి ♦ కొన్నినాళ్లు
నతికిల్బిషమనక ♦ నన్యకామినులపై
గోర్కెలుంచితిగదా ♦ గొన్నినాళ్లు

పొట్టకన్నమునకై ◆ పుడమి రాజులవేడి
గోరతచే గుందితి ◆ గొన్నినాళ్లు
క్రూరబుద్ధిని బొంది ◆ ధారుణిస్త్రీపైవాపు
కూపంబులో నుంటి ◆ కొన్నినాళ్ళు
జాతిమైనది మొదలు నీ ◆ హేతువయ్యె
నేమిసేయంగగలవాడ ◆ నివె దిక్కు
జరగినది యెంచకిక ముందు ◆ కరుణ బ్రోవు
చక్రధారీ శ్రుతిమనోజ్ఞ ◆ జయవిహారి. 79

సీ॥ మోహాంధులగలిగిన ◆ మునుకొని మనుజుండు
పశువైన స్త్రీ యని ◆ భ్రాంతిజెందు
యాకలియైనచో ◆ గాని పహ్వాకొను గపు
సంబళ్లైనను ద్రావ ◆ నరుగుచుండు
తామసంబౌదవిడ ◆ దలప స్త్రీమానసా
నైరిగా బాపట్టు ◆ వసుధనరయ
కూర్కునచ్చినవేళ ◆ గొప్పన ఘూర్పై
సుమశయ్యగా గాంచు ◆ చూపనదని
సంభోగకాలన ◆ సమయం బెరుంగక
మనసు గోరినవేళ ◆ మరుగుగాని
కమల గర్భుంపు సైనను కడకు బ్రోయ
వశముగాదయ్య, యుచియన్న ◆ యడయగలుగు
మనుజులకు సలవియారిట ◆ మధువిదూర
చక్రధారీ శ్రుతిమనోజ్ఞ ◆ జయవిహారి. 80

సీ॥ ప్రాణమునకు గోర్కె ◆ బాడుగా లేకున్న
భార్య యౌవనమేమి ◆ బాడిగాంచు
వరగంధమును లేని ◆ ధరను సుమంబేల
విద్వాంసులుండని ◆ వీడ దేల
నోషధీశుడు లేని ◆ నుడుగణంబుల వేల
సుతచయంబులు లేని ◆ సొమ్ము లేల

హంసలు లేనట్టి ♦ యాసరోవర మేల
పికశుకంబులు లేని ♦ విపిన మేల
ధరనధిపు పాలనము లేని ♦ ధాత్రి యేల
దినమణి సుకాంతులొప్పని ♦ దివస మేల
సరవిహారి సంస్మరణ లేని ♦ జన్మ మేల
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. ౮౨

సీ॥ కట్టించితివిగాదె ♦ ఘనజలానిధి మధ్య
ద్వారకాపురమును ♦ దాని నొకట
గొట్టించితివిగాదె ♦ గోమనొప్పదశకంఠు
నరుసశిరంబులు ♦ వారిజాక్ష
గాల్పించితివిగాదె ♦ గడునడఖాండవవనం
బామహేంద్రమువిగుండె ♦ నవెలుసగాల
జీల్పించితివిగాదె ♦ జెలగి రక్కసి సొమ్ము
నరసఖంబులచేత ♦ వాసుదేవ
దరిమితివిగాదె బలిక్రిందు ♦ దానవారి
ద్రొక్కితివిగాదె గాళింగు ♦ నొక్కకాల
మొక్కితివిగాదె పరాగడల్ ♦ మిక్కిలిగను
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. ౮౧

సీ॥ సిరియేల నిలుచుని ♦ ధరణిలో నొకచోట
సర్వమందుననుండు ♦ సాధ్వగాన
వరప్రభంజననాము ♦ డిరవొంద నొకచోట
నుండునాసర్వమం ♦ దుండుగాని
మరివీతిహోత్రుండు ♦ చురుచునాయొకచోట
లర్చులరగువర ♦ కపనిబోవు
భానుండు దీప్తుల ♦ బరపిముజ్జగమందు
తనలోనసకీడ్వడె ♦ దనరిమరియు
అటువలెనెనీవు గాన్పించి ♦ యందరికిని
కళలు నీలోనికినిగుంజ ♦ కర్మగతుల

వెంబడిని జన్మమొందింతు ♦ వేసురేశ
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 83

సీ. నీటిలోపలనున్న ♦ నూటితామరకునీ
రంటనిచందాన ♦ నఘవిదూర
మట్టియందు జరించు ♦ మహికులాలపుబుర్ర్వ
నకులోష్మమంటని ♦ నాణెముగను
చింతగుల్లలనుండు ♦ చింతపండునకును
బొబ్బరంటనిరీతి ♦ బోసగభువిని
శుద్ధస్ఫటికమున ♦ శోణంబునిల్పిన
శోణమంటనియట్లు ♦ పూనికగను
నుదధిలోనుండు జలచర ♦ ముదధినెరుగ
నట్లునీవును సర్వంబు ♦ నందునిండి
యంటి అంటనివిధమున ♦ నలరెదీవు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 84

వనవిహంగములను ♦ వసుధ నెవ్వడుబ్రోచె
వ్యాఘ్రయూథంబునె ♦ వ్వండుగాచె
చెలులగర్భముల బి ♦ ల్లల నెవ్వడుమని
చె నెవ్వడు ♦ పసులకొసగె
చెట్టులోకప్పకు ♦ సాదమెవ్వడొసంగె
చీమకెవ్వడుబోసె ♦ చలగనూక
వృక్షజాతినెవండు ♦ వృద్ధినిబొందించె
సకలమ్ము నెవ్వడు ♦ సాకుచుండె
దేవనీవైన సంకల్ప ♦ భావమునను
నిట్టులగుచుండె గాకితే ♦ దేనియెవరు
పోషణమ్ము నొనర్తురు ♦ ముజ్జగముల
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 85

మృగతృష్ణలనుజూచి ♦ మొనసిమూర్ఖుడునమ్మి
జలమనుకొని చేర ♦ జనినయట్లు

రజ్జువుంజూచి స ♦ ర్పంబనిభీతిలి
పారినచందమహా ♦ బరగధాత్రి
దుర్మతులగనిని ♦ ర్దోషులంచనినమ్మి
చెడినచందంబౌను ♦ సృష్టినరయ
సత్కార్యములుమాని ♦ దుష్కార్యములొనర్చి
గూలినమాడ్కి మహా ♦ గువలయమున
నన్ను నీవు సిరింబ్రోన ♦ యట్టిపథము
గానక నితర పథముల ♦ గాంచినరులు
మిథ్యయగు నీప్రపంచంబు ♦ తథ్యమంద్రు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. ౮౬

(శ్రీశంకరాచార్య రచితశ్లోకార్థ)

సీ. ఆదినారాయణా ♦ హ్వాయుడవౌ నీవుమా
యింటికి వేంచేసి ♦ యింపరమ్ము
హృదయకమలమందు ♦ విదితమహా నవరత్న
పీఠంబునిల్పితి ♦ ప్రేమతోడ
దానిపైగూర్చుండ ♦ తగనర్ఘ్యపాద్యంబు
లిచ్చెద నీకునే ♦ నింపుదనర
పంచామృతస్నాన ♦ మొంచినిర్జేయింతు
నూనవస్త్రాకారివౌ ♦ మంజుభాష
బెల్లమును నెయ్యి దేనెయు ♦ బెరుగుక్షీర
ములను సమకూర్చి నీకునే ♦ మోదమలర
సింపి కభిషేకముజేతు ♦ జిన్నికృష్ణ
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 87
సీ. ఇందీవరాక్షశ్రీ ♦ హేమాంబరమ్ములు
నానావిధంబులౌ ♦ నవ్యచీని
చీనాంబరంబులు ♦ చెలువుగాదాల్చుము
శుద్ధమౌక్తికముల ♦ సొంపుదాల్చు

హాటకసూత్రంబు ♦ పాటవంబుగదాల్పు
కోటిమన్మథరూప ♦ గోత్రధార
పరమపవిత్రమై ♦ బరగుయజ్ఞోపవీ
తంబుదెచ్చితినిదే ♦ దాల్పుమిపుడు
మణులుజెక్కిన పతకంబు ♦ మురియుదాల్పు
సిరివెనగూడి చక్రంబు ♦ చెలగిదాల్పు
మణుల కుండలములునిత్తు ♦ మహినిదాల్పు
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 88

సీ॥ కౌసల్య తనయ నీ ♦ కస్తూరి తిలకంబు
ఫాలమందున దిద్దు ♦ లాలితముగ
ఘనసారయుతమైన ♦ గడు చందనంబును
మృగనాభి యగరును ♦ సొగసుగుల్కు
మందారసుమముల ♦ యందలి పరిమళ
ములను మిశ్రితమైన ♦ యలసుగంధ
మును నుత్తమాంగ మం ♦ దున లేపనముజేతు
కోరికదీరగ ♦ కూర్మితోడ
సుగటి వీచెద నీదేహ ♦ సుఖముకొరకు
మునుల హృదయము నను నిల్వ ♦ ముదముతోడ
మణుల పాదుకలునుదాల్పు ♦ మరియు నివిగో
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 89

సీ॥ కావేరమాపతి ♦ రాజీవదళనేత్ర
బూజ సల్పెద నీకు ♦ భూమినాథ
మందారజాజికా ♦ మల్లికాచంపక
కరవీరకేసరి ♦ కనకవంక
జాకుందవరబృంద ♦ చారుమాధవబల్వ
పున్నాగపరిమళ ♦ పుష్పచయము
తెల్లనుదగదెచ్చి ♦ నిందిరాధవనీకు
పూజలుసేయంగ ♦ బూనినాను

ఘనకృపాసింధుడవు నీవు ♦ కరుణనేలు
మహుడేలనే నా యింద్రా ♦ నా మునీంద్ర
కరణి నన్నేలుమిప్పు ♦ ఘనగుణసింహ
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 90

సీ. ముక్తాతపత్రంబు ♦ ముసిముసి గ్రతి
ముమ్మగుల్కు చారా ♦ మోక్షదాయి
నూగ్యంపు వెడలగా ♦ చొక్కమౌగమిగంబు
హారియించుభంగిని ♦ నార్గరిక్షు
నిష్కళంకంబగు ఘన ♦ నిల్వుటద్దంబును
నెచ్చితనిదిగో నిం ♦ దీనరాక్ష
కోటిసుందరకాంతి ♦ దీప్తైన ముఖసరో
జముజూ మకోనవె యో ♦ చక్రపాణి
పరగ నీదాసునకనుగదా ♦ పంకజాక్ష
దిక్కు నీవంటి వేరొక ♦ దిక్కు గలదె
నిర్వికారనిరంజన ♦ నిర్వికల్ప
చక్రధారీశ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 91

సీ. కపిలాజ్యయుక్తమౌ ♦ కర్పూరచూర్ణంబు
ధూపమిదిదనిదే ♦ గోపబాల
త్రైలోక్యహారిణి ♦ త్రైలోక్యపతివంచు
దీపమిచ్చితినిదే ♦ దీనపోష
అఖిలామరశ్రేణి ♦ కంతికునీమూర్తి
యగుపడగలదకో ♦ యఘవినాశ
ఛిద్రఘటోదర ♦ స్థితమగు నీదీప్తి
బాహ్యమంతయు వేరు ♦ పరచివెలుగు
చూపెదవుగాదె యాత్మకు ♦ శోభితముగ
చారుగుణధాముడవుగావు ♦ సరసగతుల
వరపరంధాముడవెగాక ♦ మరియొకరిచె
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 92

సీ. నవనీతహారి నీ ♦ యవసరంబున వేన్ర
మునకు గాసిప్పుడు ♦ మొనసి చాల
యరటిపండ్లును ద్రాక్ష ♦ వరచూత ఫలములు
ఖర్జూర సెలగియు ♦ కరము నింక
నారికేళంబులు ♦ నానీయమా చెఱకు
తేనెయు బెల్లంబు ♦ దివ్యమైన
ఘనసార యుతములు ♦ కెర మొప్ప సమకూర్చి
చేతైన ఘనరసా ♦ మృతము మరియు
పెక్కు ఫలరసవర్గముల్ ♦ పేర్మి నిడితి
నంగగొనుమి వె యోదేవ ♦ సగుణభావ
సుగుణజనపక్ష నన్నేలు ♦ మగుణశిక్ష
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 93

సీ. రాజాన్నమిదె మహా ♦ రఘురామ రణభీమ
యారగించను రావె ♦ సారసాక్ష
కూష్మాండ వార్తాక ♦ గురుశాక పాకముల్
సూపంబు ర్యుక్తమా ♦ చోష్యములును
నింగువ గలసిన ♦ రంగైన జీరతో
దధ్యన్నమును గ్రోలు ♦ తథ్యముగను
ఆలపాల్ శర్కర ♦ యేలాసమేతమా
పరమాన్నము భుజించు ♦ పద్మనాభ
వడ లతిరసలాడ ♦ భక్ష్యముల్ నేతితో
వండి తెచ్చితి నిదే ♦ పరమపురుష
భార్యలిద్దరు నీవు నా ♦ భక్తి మెచ్చి
భోజనంబును జేయుమీ ♦ బొందుమింక
నిక్కడను నా కొసంగవే ♦ ముక్తి వేగ
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 94

సీ. ఉత్తరాపోశన ♦ మెత్తవే మునివంద్య
పట్టవే వ్యామాంబు ♦ బరగనీవు

చరణయుగంబును ♦ నిరవొంద గడగితో
యిదిగో మందాకినీ ♦ యిద్ధగంగ
శుద్ధాచమానంబు ♦ నిద్ధాత్రిలో జేయ
దారాపథాంబువృక్ష ♦ దముకొసగితి
కర్పూరహారతుల్ ♦ కర మొప్పనిచ్చితి
మంత్రపుష్పంబిదె ♦ మధురభాష
తెల్లనాకులు పోకలు ♦ దివ్యమగు ల
వంగములు జాజికాయ జా ♦ పత్రిపచ్చ
కపురముంగల వస్తువుల్ ♦ కలిగినట్టి
తమలమిదె దెచ్చితినిగొను ♦ దయను దేవ
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 95

సీ. పాన్పు వేసితినయా ♦ పాకశాసనమిత్ర
పవళింపరమ్మిక ♦ పద్మనాభ
మీయద్దలోత్తును ♦ మెలతలిద్దరునిల్చి
యుండిరి నిద్రించు ♦ మో మురారి
బహుపరాకులు దెల్ప ♦ భటతతులుండిరి
బరుపడి మేల్కాంచు ♦ భక్తవరద
సకలవిద్వజ్జన ♦ సముదయంబుండెను
సంస్తుతింపగ దేవ ♦ సభ యొనర్ప
నిన్నునమ్మినభక్తుల ♦ నెమ్మిబ్రోచు
నటులనన్నును దయనేలు ♦ మమరవినుత
మంగళంబులు నీకగు ♦ మాపు రేపు
చక్రధారీ శ్రితమనోబ్జచయవిహారి. 96

శ్రీ భగవద్గీతా ప్రకరణము.

సీ. చినిగిన చేలముల్ ♦ పనికిరావనిమాని
క్రొత్తపటంబులు ♦ గోమరుమిగుల
నరులుధరించిన ♦ కరణిసమ్యగ్రీతి
పరమాత్మ నీరీతి ♦ పాదుగాను

జీర్ణశరీరముల్ ♦ జెలువారవదలియు
క్రొత్తశరీరముల్ ♦ కూర్మితోడ
పొందుచుండునుగాదె ♦ పొలుపొంద జగమందు
సర్వేశ నినుజూల ♦ సంస్తుతింతు
నాత్మకును చావు లేదప్పు ♦ డురసిజూడ
తనువునకుగాని మరణంబు ♦ ధరణిదీని
నెమ్మి నెరిగినవాడె పో ♦ నిజపరుడు
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 97

సీ. అవనీశ్వరా చూడ ♦ నన్నమందున ప్రాణు
లుద్భవించెనుగాదె ♦ నుదధిశయన
కమలాక్ష కనుగొన ♦ కడు ప్రసాదమునందె
వృద్ధిశ్రవుడు బుట్టె ♦ విదితముగను
యిందిరాపతిగాంచ ♦ నిల యజ్ఞములయందు
క్రతుభుజండు జనించె ♦ గరముమీర
మాధవ కనుగొన ♦ మరియధ్వరమునందు
కర్మముద్భవమయ్యె ♦ కనుగొనంగ
విశ్వరక్షణ మీరీతి ♦ వివరమొప్పు
చుండగను భ్రాంతివలనను ♦ నుర్వియందు
యజ్ఞములు నీవెయాద్యంత♦మరయనీవె
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 98

సీ. ధరప్రయత్నము లేక ♦ తనయంతటనె వచ్చు
వస్తు వెద్దైనచో ♦ వలయునపుడు
వర సుఖదుఃఖముల్ ♦ మరియు శీతోష్ణముల్
సమముగా దలచుచు ♦ స్వాంతమునను
పరులయెడఁ ద్వేష ♦ పడక ముదంబుతో
గార్యసిద్ధియునైన ♦ గాకయున్న
సర్వసముండయి ♦ సంచరించెడివాడు
గర్మముల్ జేసినఁ ♦ గమలనాథ

బంధముల బొందఁడయ్యె యో ♦ భక్తవరద
ముందు మీఁదాసుఁడగుటకు ♦ ముఖ్యుఁడిదియె
గద పరాత్పర భువనేశ ♦ కంతు జనక
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 99

సీ. విద్యయందునను స ♦ ద్వినయ సంపన్నత్వ
ములను రెండిటి సమం ♦ బుగ దలంప
విప్రుని యెడగాని ♦ సలయ గోవులయందు
సామజంబైనను ♦ సరిగ దలప
శునియందునను గాని ♦ శునిని వండుకతిను
ఛండాలు నెడ గాని ♦ సమత దలప
బడిసవారైరేని ♦ బరికింప బండితుల్
సమదర్శనులుగారె ♦ సకలమందు
నిత్య సౌభాగ్యములు బొంది ♦ నిన్ను జేరి
కీర్తి కాములు నోచుంద్రు ♦ కినుక వీడి
వరశుభాకారలక్ష్మీశ ♦ వాసుదేవ
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 100

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః.

శ్రీ భగవద్గీతల ప్రకరణము.

చక్రధారిశతకము.

ఉత్తరభాగము.

సీ. ఉచితమా నాహార ♦ ముచితసంచారంబు
నుచిత కర్మలచేత ♦ నొప్పువాడు
నుచితపరిశ్రమం ♦ బుచితసంసారంబు
యుక్తచేష్టలచేత ♦ నొప్పువాడు
తగినంతనిద్రయుఁ ♦ దగినంత మెలకువ
యును గడునోర్పుతో ♦ నొప్పువాడు
దుఃఖంబుతోలఁ సం ♦ తోష మనస్కుఁడై
యోగమార్గంబున ♦ నొప్పువాడు
దేవనీలోనసైక్యమై ♦ తేజరిలెడు
నరుడొకో మూఢ వైకుంఠ ♦ పురనివాస
నేను నటువలె గానెంచి ♦ నానుతింద్రి
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 1

సీ. అన్యచింతలు లేక ♦ వనిశంబునాభక్తి
నే జనావళి కూడి ♦ యింపుపనర
సేవింపుచున్నారొ ♦ తెలిగి వారలయొక్క
సంబంధమును నేను ♦ చాల గోరి
నిత్యంబు బోషించు ♦ నిరతిమై భాసిల్ల
బగ వడి జేరు న ♦ బ్భారమంత

మునుకొని తాల్మినం ♦ చని భగవద్గీత
యందు బల్కగ లేగ ♦ నందతనయ
అట్లు నీ నామమరలేక ♦ ననవరతము
దలచెదను నీదు ప్రతినను ♦ దప్పకయ్య
వరసురాధీశ గోవింద ♦ వాసుదేవ
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 2

సీ. పత్రంబు పుష్పంబు ♦ బరగ ఫలంబును
దోయంబునైనను ♦ దొడరనాకు
భక్తితో నొసగిన ♦ బరగంగ వారికే
ముక్తినిచ్చెద నేను ♦ ముఖ్యముగను
నొక పుష్పమేగాని ♦యొక ఫలమేగాని
యొక పర్ణమేగాని ♦ నొనర జలము
నైన నాకొసగిన ♦ నలగు సద్బుద్ధిచే
చిరకాలమును వాని ♦ గలగి బ్రోతు
పరమభక్తులు నాకును ♦ పరగసఖులు
దనరు వారికి నాకు భే ♦ దంబులేద
టంచు బల్కితి వహహా ని ♦ న్నరయ నశెము
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 3

సీ. శత్రువందుననైన ♦ మిత్రునందుననైన
సముడైనవాడెపో ♦ సద్గుణుండు
మానమందున నవ ♦ మానంబునందున
సమభావుడెవ్వడు ♦ సరసుడతడు
శీతోష్ణములయందు చెలగి సమత్వము
దలచినవాడెపో ♦ ధన్యతముడు
సుఖదుఃఖములు రెండు ♦ సొరిదినొంటిగజూచు
నాతడేధారుణి ♦ నతిసుజనుడు
భార్యయందును సుతులందు ♦ భ్రమయ లేక
సంగవర్జితుడైనని ♦ స్సంగిగాడె

దేవ యీావృత్తులకునీవె ♦ గావెతలప
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 4

సీ. దూషించినను గాని ♦ భూషించినను గాని
సమతజూపెడి ప్రకా ♦ శముగలాడు
మానంబుగలవాడు ♦ మరియెట్టివసువె
ననులభించినదృ స్తి ♦ దనరువాడు
హృదయపద్మముదక్క ♦ నితర సలము లెవ్వి
యును లేనివాడుగా ♦ నున్నవాడు
స్థిరమైనబుద్ధిచే ♦ నిరతమొప్పెడువాడు
భక్తియుక్తుండయి ♦ ప్రబలువాడు
నిట్టివాడెసుమీనాకు ♦ హితుడు ప్రియుడ
టంచు మోక్షంబునొసగిన ♦ యచ్యుతుడవు
భక్తవత్సలమ్రొక్కెద ♦ భవవినాశ
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 5

సుఖదుఃఖములు రెంట ♦ సొంపొందసముడయి
బంగారమునురాయి ♦ పరగమృత్తి
కలయందు సమబుద్ధి ♦ వెలయించుటలుగల్గి
యిష్టంబులకును న ♦ నిష్టములకు
సమభావముననుండి ♦ సర్వాత్మకుండయి
ప్రకృతికవశ్యుడై ♦ ప్రకటమయిన
పరమాత్మసిద్ధుడై ♦ పాదుగాంచినవాడు
నిందజేసినచాల ♦ గుందకవని
నుండువాడును భూషింప ♦ నుర్వియందు
బొంకకుండనివాడును ♦ బొల్పుమీర
సమమనస్కులు జ్ఞానులు ♦ సాధులరయ
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 6

సీ. వృష్టిపుంగవులను ♦ తృష్ణుడగననొప్పి
వాసుదేవాఖ్యచే ♦ బ్రబలుచుండి

పాండవులందున ♦ బరగధనంజయు
డనునామకుడవౌచు ♦ నవనిమెరసి
మునినేత శ్రీవ్యాసు ♦ డనగ్రాలుచుంటివి
కవులలోనుశనస ♦ త్కవివయితివి
దండులలోదండ ♦ ధారివైతివిభువి
మానులలోమహా ♦ మానుడవైతి
వఖిల సుజ్ఞానులందు ప్రే ♦ రందియుంటి
వహామునే నైతిగాదెయీ ♦ యవనిలోన
నన్నిరూపములేనైతి ♦ ననిన దేవ
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 7

సీ. క్షరుడక్షరుండన ♦ గరము వెల్గుచునుంద్రు
క్షరుడు సంసారియ ♦ క్షరుడుముక్తు
డననొప్పువారిలో ♦ ననయంబు క్షరుడైన
ప్రకృతిచేగల్గు నా ♦ ప్రాణులకును
బద్ధాత్ముడైయుండి ♦ బదపడి జగమందు
ప్రకృతినిమానిన ♦ బరగయక్ష
రుండుకూటస్థుడై ♦ రూఢిముక్తుడనంగ
విలసిల్లుచుండిన ♦ విశ్వరక్ష
కుడవు శుద్ధాత్మకుండవు ♦ కువలయమున
నీవుదక్కనికెవ్వరు ♦ నిశ్చయముగ
సాకి రక్షించనయ్యె నగ ♦ సారసాక్ష
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 8

గంధవహుండును ♦ గంధాంశములుగల
కస్తూరియునునాది ♦ గాగచిన్ని
యవయవములగూడి ♦ యలరుపరిమళమును
స్వీకరించుచుగడు ♦ శీఘ్రమేగు
నట్టులనీయాత్మ ♦ నవనివిచారింప
నేశరీరమునుండి ♦ యెటకుజనునో

యేశరీరమ్ముదా ♦ నిలనాశ్రయించునో
యటకును సూక్ష్మేంద్రి ♦ యములదీసి
కొనిపోవ గలవాడు ♦ కొమరొప్పజీవుండు
నిదిసిద్ధమా గాదె ♦ యిందిరేశ
మరణమే నిశ్చయంబంచు ♦ మదినెరిగి
పుట్టుగిట్టులు లేనట్టి ♦ గుట్టుదెలసి
అట్టివారికి సుకృతమ ♦ త్యధికమయ్యె
చక్రధారిశ్రితమనోబ్జ ♦ చయవిహారి. 9

సీ. జయజయరఘురామ ♦ జయజానకీరామ
జయపరంధామమౌ ♦ జయసునామ
జయతుభార్గవరామ ♦ జయభక్తహృద్ధామ
జయపరాక్రమభీమ ♦ చారుధామ
జయసంగరోద్దామ ♦ జయజగదభిరామ
జయమయోధ్యారామ ♦ శౌరినామ
జయతుమేఘశ్యామ ♦ జయకపిహృద్ధామ
జయకూర్మధరరామ ♦ జయసురామ
జయకులోద్ధామ శేషాహి ♦ శయనరామ
జయతుపూతనహరరామ ♦ సవియకామ
జయజయసునీమ మాంపాహి ♦ జయనమోస్తు
చక్రధారిశ్రితమనోబ్జ ♦ చయవిహారి. 10

సీ. భగవదారాధన ♦ బాటించిజనములు
సరగనొనర్చిన ♦ జన్నమందు
శిష్టాశనంబున ♦ చెలగినశేషంబు
బ్రాజ్ఞులుభుజియింతు ♦ రందువలన
నాత్మసుజ్ఞానము ♦ నందికర్మలవీడి
పరమాత్మనుజెంది ♦ బరగుచుండు
తననిమిత్తంబయి ♦ తనరబాకము జేసి
భక్షణజేసిన ♦ భ్రష్టులవని

పాపమును బొందుచుందురు ♦ బలువిధముల
పరగ నీ కర్పణముజేసి ♦ ప్రస్తుతించి
తదుపరి భుజించువారలె ♦ ధన్యులిలను
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 11

సీ. దేహమందున్న యీ ♦ దివ్యమా నాత్మకు
బాల్యకౌమార యౌ ♦ వనములింక
వృద్ధత్వములు నెట్లు ♦ పృథ్విలో దిలకింప
పురుషునకుండు న ♦ ట్లొప్పిదనరు
బుద్ధిమంతులు మన ♦ స్సిద్ధులై సతతంబు
మోహమ్ము గాంచరు ♦ ముఖ్యముగను
యెండమావులనంటి ♦ యీ శరీరమునమ్మి
కన్నులుగానక ♦ కఠినజనులు
దుర్గతికి బోవగలరయ్య ♦ భక్తమిత్ర
వాసుదేవుండవౌ నిన్ను ♦ వదలకుండ
గొలచువారికె మోక్షంబు ♦ కోమలాంగ
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 12

సీ. పుట్టినవారికి ♦ గిట్టుట యెపుడయిన
నిశ్చయంబౌగదా ♦ నిర్వికల్ప
చచ్చినవారికి ♦ జగతిలో జన్మంబు
తప్పక కలుగుగా ♦ దానవారి
సకల జీవంబులు ♦ స్థావరంబుల
నా దేహమందుండు ♦ నాత్మ యెప్పు
డును జంపబడదని ♦ ఘనముగా సద్బుధుల్
బరికింత్రు ధాత్రిని ♦ బద్మనాభ
యిద్ది తెలియక నరులు దుః ♦ ఖించుచుంద్రు
పామరులు దక్క తక్కిన ♦ ప్రాజ్ఞులెల్ల
వింత జేయుచునుంద్రు నీ ♦ చిత్కళలను
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 13

సీ. ఎప్పుడెప్పుడునైన ♦ నెలమినధర్మంబు
నకు వృద్ధిధర్మంబు ♦ నకును చాల
హానివచ్చిననప్పు ♦ డవనిలో బ్రబలియుగ
మందు పుట్టుచునుందు ♦ ననుచు బలికి
నాడవంచనివధా ♦ న్యాసు గీతలుపల్క
వినగల్గిలిమిగాదె ♦ ఘనులలార
మదమున వర్తిల్లు ♦ మనుజాళినులబట్టి
ఖండించితౌగాదె ♦ కరము మెరసి
నిన్నుగాంచిన చింతల ♦ న్నియును దీరు
నిన్నుజూడని కన్నులు ♦ కిన్నులగును
నీకు నంజలిజేయని ♦ వేకరము లె
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 14

సీ. యోగంబుతోగూడి ♦ యోగులై విలసిల్లు
చున్న మానవులాత్మ ♦ యొప్పుకొరకు
ఫలమునందాపేక్ష ♦ బడకయు విడనాడి
కాయంబుచేతను ♦ కరము మెరయు
మనసుచేతను చాల ♦ మంచి బుద్ధులచేత
కేవలేంద్రియ పంక్తి ♦ చే వెలయుచు
కర్మముల్ జేయుచు ♦ నిర్మలమూర్తులై
విజ్ఞానులన నొప్పు ♦ విశ్వమందు
కీర్తి జెన్నొంది పరమయో ♦ గయన వరలి
నిరతమును నీకు దాసులై ♦ నీదుసేవ
లెపుడు జేయుచునుండుట ♦ యే ఘనంబు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 15

సీ. యోగమందుండియు ♦ యోగ భ్రష్టుండైన
వాడు బుణ్యముజేయు ♦ వారిలోక
మందున బహుకాల ♦ మతి సౌఖ్యముననుండి
మరల మనుష్య జ ♦ న్మంబునెత్తి

శుచిచేదనరు పరి ♦ శుద్ధ మనస్కుల
గృహసీమలందు వ ♦ ర్తిల్లుచుంద్రు
రటులకాదేని యో ♦ గాభ్యాస నిరతుల
యిండ్లలోనైన జ ♦ నించుచుంద్రు
పూజలందుచు నవ్వారు ♦ పుణ్యచరిత
ఓదయానందభావ మ ♦ హానుభావ
దైత్యసంహార నరసింహ ♦ దాసపోష
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 16

సీ. సర్వప్రపూర్ణుండు ♦ సర్వజ్ఞుడగువాడు
పర పురాతనుడన ♦ బరగువాడు
జగముల నిర్మించు ♦ శక్తి గల్గినవాడు
అణువుకంటెను సూక్ష్మమైనవాడు
పూర్ణభావంబున ♦ పూర్ణ లక్ష్యమువాడు
మహిమలలో మహా ♦ మహిమవాడు
అరయశక్యముగాని ♦ హాసముగలవాడు
దివ్యస్వరూపుడై ♦ తిరుగువాడు
తలప నాదిత్యవర్ణంబు ♦ దాల్చువాడు
ప్రకృతికనిమీదిభాగమై ♦ పరగువాడు
నీవెగాక నికెవ్వరు ♦ నిరుపమాన
సర్వమును నీవెయై మహి ♦ సాకుచుందు
చక్రధారీ శ్రితమనోబ్జ ♦ చయ విహారి. 17

సీ. నాయందె చిత్తంబు ♦ నాయందె బుద్ధియు
సతతంబునలయించు ♦ నతడె ఘనుడు
నాయందె ప్రాణంబు ♦ నాయందె ధ్యానంబు
నతిభక్తి నిల్పిన ♦ యతడె గురుడు
నానార్థముల నేర్చి ♦ నానాశ్రమల కోర్చి
ఇతరుల కెరిగాచు ♦ నతడధికుడు

నాథభక్తియేజీవ ♦ నమ్ముగ యోచించు
చుండునాతండెమ ♦ హోన్నతుండు
నన్ను నమ్మినవాడువి ♦ జ్ఞానయుతుడ
టంచుగీతలలోబల్కు ♦ వామహాత్మ
ఆది మధ్యాంతరహితబ్ర ♦ హ్మాండవినుత
చక్రధారీశ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 18

సీ. అజ్ఞానమునబుట్టు ♦ నట్టి తామసమును
గురుపాదసేవచే ♦ కొమరుమిగిలి
పరిపూర్ణమైనన్య ♦ భాసురమ్మై వెల్గు
జ్ఞానదీపాగ్నిచే ♦ గాల్చివేసి
విషయంబులందుండి ♦ విషయమంటనిభాతి
దేహంబు నందుండు ♦ దేహివిధము
వేరైనభంగిని ♦ వెదకినమనుజుండు
జీవన్ముక్తుండన ♦ వెలగుచుండు
నతని కేచూడపంలోక ♦ మబ్బుగాని
నితరులకు గల్గనేర్చునే ♦ యిందిరేశ
భారతీనాథ సంసేవ్య ♦ భక్తవరద
చక్రధారీశ్రితమనోజ్ఞ ♦ జయవిహారి. 19

సీ. అర్జునక్లేశంబు ♦ నణగించి హరినీవు
దివ్యగంధంబును ♦ భవ్యసూనాలి
కలనుధరించియు ♦ కరముపాకృతమైన
లేపనంబులతోడ ♦ లీలవనరి
హేమాంబరంబులు ♦ హేమకిరీటంబు
హేమరథంబును ♦ నిద్ధరూపు
గలిగిసర్వాశ్చర్య ♦ కరముగా దిశలందు
నన్నిముఖంబులై ♦ యవతరించి
బహుళ చరణంబు లక్షులు ♦ బహుగదాల్చి
సర్వసచరాచరంబంత ♦ సమతనిండి

విశ్వరూపంబు జూపిన ♦ విశ్వనాథ
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి 20

సీ. దైవవశంబునఁ ♦ దనకు లభించిన
యన్నాదులనుదృష్టి ♦ గన్నవాడు
మాయను దిగనాడి ♦ మహనీయ చిత్తుఁడై
యాత్మ స్వరూపంబు ♦ నరయువాడు
దృఢనిశ్చయుండయి ♦ పృథుశాస్త్రములయందు
చెప్పినకరణిని ♦ జేయువాడు
నాయందు బుద్ధిమ ♦ నంబునంతయుఁగూడ
దగ సమర్పణజేసి ♦ తనరువాడు

పరమభక్తుఁడనందగు ♦ వాఁడె హితుఁడు
వాఁడె మిత్రుండు పుత్రుండు ♦ వాఁడె ప్రియుఁడు
వానినేవీడ నంటివే ♦ వారిజాక్ష
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 21

సీ. ప్రాణిసంగమునకు ♦ బరగ జ్ఞానముగల్గి
హృదయస్థమైయుండు ♦ పదిలముగను
నాదు సంకల్పంబు ♦ ననుమానవులజాల
నియమించుచును మహా ♦ నిపుణమతిని
నాచేత నుక్తియును ♦ నాచేత శాస్త్రంబు
నాచేత సిద్ధియ ♦ నయముగలుగు
వేదంబులును నేనె ♦ వేదాంతమును నేనె
వేదంబు నేనెత ♦ ద్వేదఫలము

నేనయై వెల్గుచున్నాఁడ ♦ నిశ్చయముగ
నన్నిటిఁ దెలియ దగిన ♦ నన్న నేనె
యనుచు దెలిపితి వంటనీ ♦ వర్జునునకు
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 22

సీ. అవనీశ పరికింప ♦ నాశలనెడి యుచ్చు
త్రాళ్ళలో జిక్కిరి ♦ ధాత్రిజనులు
షడ్వర్గచయముల ♦ సంపాదన మొనర్చి
భోగార్థములగని తూగువారు
వలనొప్పమరియు ష ♦ డ్వర్గంబుల నెచాల
ముఖ్యంబులని బాహు ♦ మురియువార
లన్యాయ మెంచక ♦ నతిరుచియని పర
ధనము గొకెడివారు ♦ ధరణిగలరు
కోరెదరుగాని కోర్కెలు ♦ కొండగైన
ముక్తిమార్గంబు జేరెడి ♦ ముఖ్యగతిని
తెలియరైరి గదా జనుల్ ♦ దేవదేవ
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 23

సీ. దేవసద్విప్రులఁ ♦ దివిరి పూజించుట
గురువుల ప్రాజ్ఞులఁ ♦ గొల్చుచుంట
తీర్థయాత్రాదుల ♦ దివిరి సేవించుట
నిష్కపటంబుగా ♦ నెగడు ధనము
నార్జించుకొనుట నీ ♦ యవని పరస్త్రీల
తల్లులటంచని ♦ దలచుచుంట
మనవంటి ప్రాణమే ♦ యనిదయతో జీవ
హింసచేయక యుంట ♦ నివియునెల్ల
తనువుతో జేయబడినట్టి ♦ తపములనుచు
జెప్పిరి గదా స్మృతులలోన ♦ జెలగుసటుల
కోసలాధీశ గోవింద ♦ కువలయేశ
చక్రధారి శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 24

సీ. ఏనుధనికుడను ♦ నేను కులీనుండ
లేరునాకు సమాను ♦ లారయంగ
నేనొసంగెడివాడ ♦ నేనుతగినవాడ
చెలువుగా యజ్ఞముల్ ♦ జేయువాడ

సీ. అభ్యాసముకంటె • నరయజ్ఞానమ్ము మే
లంతకంటెను ధ్యాన • మరయ మేలు
ధ్యానయోగముకంటె • దనరకర్మత్యాగ
మును జూడ మేలౌను • మునుకొనికన
త్యాగంబు వీడినక • జగమునందున నోర్పు
గలిగియుండును గాదె • ఘనతరంపు
విషయసంబంధంబు • విడిపోవనైయ్యుండ
శాంతమ్మెగనిపించు • సర్వజగము
ఘనఫలేచ్ఛలు లేనట్టి • కారణమున
సత్క్రియకర్మయె శ్లాఘింప • నేనటంటి
నన్నికర్మలు నీవెగా • యవనిదలప
చక్రధారీ శ్రితమనోజ్ఞ • చయవిహారి. 30

సీ. మాయయన్ పేరుచే • మహినినశ్వత్థంబు
విలసిల్లుచుండెను • వివిధగతుల
అజ్ఞానమును వేరు • లధికంబుగాగూడి
పాదుకొన్నవిగాన • పడకనిలచి
గుణసంగమంబులే • గొనకొని యీచెట్టు
నకు మూలమై యొప్పె • ప్రకటితముగ
యీపాదపంబున • కిలమినాశముజూడ
సంగపరిత్యాగ • శక్తిగాదె
కాన ప్రకృతియె మాయయగు • ఘనదృఢమతి
సంగ రహితంబుగల్గిన • భంగమొదవి
మొదలితోగూలునదె ముక్తి • సదయహృదయ
చక్రధారీ శ్రితమనోజ్ఞ • చయవిహారి. 31

సీ. అవని వైశ్వానరుం • డనగనేనై యొప్పి
సకల హృదయమ్ముల • నరగనిలచి
వాయుపంచకముతో • వడిపరగుచునుండి
వృత్తి భేదంబుల • వెలయుచుండ

గూడుకొనినయట్టి ♦ వాడనై యన్నంబు
నలుగువిధముల ♦ బోలగాను
జీర్ణించు భావంబు ♦ జెలగి జేయుచునుందు
స్థిరబుద్ధి నేనన ♦ కరముమీరసి

ఖాద్యమును చోష్య లేహ్యంబు ♦ గాకమరియు
పేయమునుగూడ నీనాల్గు ♦ ప్రీతికరము
లైన విధములతోడనే ♦ నధికరుచుల
పచనమును జేతునన వృకో ♦ పద్మనాభ
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 32

సీ. ధరనర్క తేజంబు ♦ బరువడి శశితేజ
మిదిరెండునాదియౌ ♦ నెలమిదలచ
పితిహోత్రజ్వాల ♦ వివరింపనాదయ్యె
విశ్వమందంతటన్ ♦ శాశ్వతముగ
నీకళలిమ్మంచు ♦ నెరియున్నిశశిభాను
లకుగనిచ్చితినేను ♦ కడుముదమున
పరయనాశక్తిచే ♦ సకలవస్తువులెల్ల
సృజయింపుచుంటిని ♦ సురుచిరముగ

కలువలకు చలికాడనై ♦ పలువిధముల
ఫ్రొషధులనెల్ల బండింతు ♦ నోజ్జనగుచు
సర్వమేసంచు బోషించ ♦ సముచనసనె
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 33

సీ. ఆత్మ నేననెడివా ♦ డవనిలో నేత్రశ్రో
త్రఘ్రాణచక్షులు ♦ దనరునటుల
స్పర్శేంద్రియము లైదు ♦ సరిగ మనసునుగూడి
యారునై విల ♦ సిల్లునట్టివీని
వశతనుజీవుండు ♦ విశదమా శబ్దాది
విషయంబులెల్లను ♦ వేడ్క జెలగ

ననుభవించుచునుగాదె ♦ యరయగా బరమేశ
నీవెట్టియెతివిగాదె ♦ నిర్మలముగ
దెలియ నధ్యాత్మకుడవీవె ♦ తేటపడగ
బరగ జిద్రూపివౌదీవె ♦ భక్తవరద
యరయ బ్రహ్మంబు నీవెయౌ ♦ యజ్ఞభోక్త
చక్రధారి శ్రీతమనోజ్ఞ ♦ చయవిహారి. 34

సీ. శమముదమములెంచు ♦ సాగి బాహ్యేంద్రియం
బంతరింద్రియములం ♦ చలరుచుండు
వాటినిగ్రహించుట ♦ వలనొప్ప విషయాదు
లను హరించుటయును ♦ ఘనతరముగ
శాస్త్రసిద్ధములైన ♦ శాస్త్రీయకర్మముల్
పదపడిజేయుట ♦ పలువిధముల
పరులుబాధించినన్ ♦ బాధయించెన్నక
పక్షపాతములేక ♦ బరగునట్టి
విధముగానిటు బ్రాహ్మణ ♦ విషయమనని
నీవెగావారి బాలింప ♦ నీలదేహ
భక్తమందార పరమేశ ♦ భయవిదూర
చక్రధారి శ్రీతమనోజ్ఞ ♦ చయవిహారి. 35

సీ. అన్నంబు లఘువుగా ♦ నారగించుచునుండి
ప్రజలులేనట్టిచో ♦ బరగువాడు
మనసు వాక్కు శరీర ♦ మను మూటి నియమించి
యంతయు నేక ♦ మంచరయువాడు
నిజయోగమార్గమే ♦ నెలవుగాగలవాడు
జగమున శాంతము ♦ సాకువాడు
జీవానురూపమే ♦ భావింపనాయంశ
మని యెల్లరకు ♦ చాటునట్టివాడు
నమర మానవతనువుల ♦ నలరియున్న
యింద్రియంబులచేత లా ♦ గించువాడు

నీవెగాదటె యోదేవ ♦ దేవదేవ
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 36

సీ. పరుల కేకష్టంబు ♦ బరగ సల్పనిదియు
సతతంబు నిజమునే ♦ చాటునదియు
ప్రేమతోడను మంచి ♦ ప్రియమైన వాక్యముల్
బల్కుటయును వేద ♦ పాఠమొనర
జేయుటయు నివిప్ర ♦ సిద్ధవాగింద్రియం
బున జేయుతపమని ♦ భూరిశాంతి
గోపంబు లేకను ♦ గానకొని యితరుల
వృద్ధినిగోరుచు ♦ బుద్ధిలోను

సనర వాగింద్రియంబులే ♦ ఘనమనస్స
టంచు ధ్యానంబు ♦ నాపయునలర చేసి
యిన వగితము నకు ననునో ♦ యుక్తమున నె
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 37

సీ. అర్జునా తెల్పెద ♦ నాత్మార్థమునుసేకు
యీశ్వరుడనేనిదా ♦ డిచ్ఛచేత
యంత్రరూపంబుగా ♦ నలుప దేహంబుపై
నున్న భూతములను ♦ పన్నుగాను
సత్వరజస్తమో ♦ సగుణత్రయాత్మక
మాయచేనిమ్మహి ♦ మరలద్రిప్పు
చుండు భూతములందు ♦ నొప్పిదంబై నేను
హృదయంబులందుండు ♦ నీప్సితమున

ప్రీతినేకాదశాధ్యాయ ♦ గీతలందు
నంతనామయమనిని వె ♦ యునగలేదె
అట్టినిన్నెన్నదరమ నా ♦ కమరనాథ
చక్రధారీ శ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 38

భక్తిమార్గప్రకరణము.

సీ. వయసుగాయుండును ♦ వసుధముప్పనిఁజోచి
పరప్రభుత్వవిభూతి ♦ వలనమించి
తొలకరిమెరుపుల ♦ వలెఁజూచితనువుల
దనయీడువారలి ♦ ధరణిలోన
తనకంటెముందుగా ♦ తగ్గిపోవుటజూచి
తాను జచ్చెడికాల ♦ తతియుగాంచి
కడుమోహపాశబ ♦ ద్ధుడయి మెదలలేక
పడియుండుగాదెయో ♦ పరమపురుష

ఇట్టి నరునకుసుకృతము ♦ దెట్టులబ్బు
దాశరథినిన్ను హృదయవిధి ♦ దలచువాని
జన్మయేజన్మయని చెప్ప ♦ జనునుగాదె
చక్రధారి శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 39

సీ. హాటక కలుషంబు ♦ సవనిశుద్ధినొనర్ప
ననలంబు దరికొల్పి ♦ యందుఁబైన
బుటముఁబెట్టియు నూద ♦ భూరిసువర్ణంబు
మాలిన్యరహితమై ♦ మరియునొప్పు
నట్టులెవరు దేహ ♦ మందుండు దుర్విష
యాదులనన్నిటి ♦ బాదుగదల
జేసినాశంబొన ♦ ర్చిన పూర్ణభావులై
నిన్నుగనుంగొన ♦ నేర్చు తండ్రి

గనుకనన్ను పరిపూర్ణ మా ♦ కరుణజూచి
ఘనపదాంభోజ పీయూష ♦ మునదనుపుచు
దాసునిగ నేలుకోవయ్య ♦ ధన్యచరిత
చక్రధారి శ్రితమనోబ్జ ♦ చయవిహారి. 40

సీ. ఊహాపోహాలను నే ♦ నుర్విమర్వకమున్నె
లలివాతకఫముల ♦ లమకమున్నె

తనువు దృఢంబది ♦ తగ్గిపోనకమున్నె
సరగ వివేకము ♦ చనకమున్నె
అంధకారముగప్పి ♦ యవనిగానకమున్నె
కనవినరాకుండు ♦ గలికిమున్నె
యమకింకరులు ప్రాణ ♦ సమితిలాగకమున్నె
కాష్ఠముల్ చేర్చగా ♦ గనకమున్నె

పాపకార్యము లొనరించ ♦ బాలుపడక
నీకరక్షించజూడుమో ♦ నీరజాక్ష
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 41

సీ. దేవేంద్రమణిపగిది ♦ దీపించినగాని
యూరకె పెరగఁబోవ ♦ దవనిలోన
కనకాచలంబున ♦ కిన్నమిన్నగనొప్పు
ప్రసవ్యంబుగూర్చినఁ ♦ బసదు వెంట
రాబోవదంతలంప ♦ రాకెనపడనేత

దనుభవింపగ నీర ♦ దజునకైన
జలజదళనేత్ర నీపదా ♦ బ్జముల గొలుచు
భవములను హరియించి శా ♦ శ్వతపదవిని
నొసగినఁ గృపజూడుము ♦ హరి [illegible]
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 42

సీ. ఘనజరాభారంబు ♦ తగిలినచ్చిన
ముంగటు యమభటు ♦ ల్మొనరు వేళ
కఫవాతరోగముల్ ♦ కడుకుత్తుకకునంటి
గడగడగడయని ♦ నడకు వేళ
బంధుజాతంబెల్ల ♦ వచ్చియేడ్చెడి వేళ
చిత్తమ్ము సరిలేక ♦ చిక్కువేళ

నీపదధ్యానంబు ♦ నే జేయ నేర్తునో
జేయజాలనొ తండ్రి ♦ శ్రీయనంత

దానికిప్పుడెనిన్ను చిం ♦ తనముజేతు
కృపనునాపయిజూపుమో ♦ శ్రీరమేశ
పాపచయనాశ విదళిత ♦ ప్రకటపాశ
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 43

సీ. ఘంటాసురుండుసీ ♦ కథలాలకించంగ
నెంచకహరిని వం ♦ చించ నెంచి
ఘంటికానినదముల్ ♦ కర్ణరంధ్రముల కే
బవలుపోరకనుండ ♦ నలయునంచు
శాసించిమెచ్చి ని ♦ శాటగోత్రజునకు
వరముసీయగలేద ♦ సరగభవుడు
సతతంబు నినునమ్ము ♦ సద్భక్తులకువరం
బులొసంగుటెమాత్ర ♦ పుబనియగును

తండ్రిసుతుబోషణము జేయ ♦ దలచకున్న
నింక నెవ్వడుదిక్కు ర ♦ క్షించనీవె
యార్తిబాపిన నీవెదే ♦ వామహాత్మ
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 44

సీ. తరణికులేశనా ♦ తప్పులన్ని క్షమించి
నీకటాక్షంబును ♦ నెరపవలయు
నందులకై యిప్పు ♦ డతిభక్తి నొకపాత్ర
మునురచించితిగాను ♦ ముఖ్యముగను
సకలపవిత్రమై ♦ సాధుజనాళికి
జెంపమానందంబు ♦ నొందునట్టి
విధముగాగనుగొన ♦ విశ్వమందునసది
యెన్నివంకలనున్న ♦ నెచటికేగు

చున్నసద్గ్రానిలోనేర ♦ ముగుచవిత్ర
వంతమూగాదె మలిసమై ♦ పరిలునొక్కొ
నీవెరుంగనిధర్మము ♦ లేవిధాత్రి
చక్రధారిశ్రితమనోబ్జ ♦ చయవిహారి. 45

సీ. ఇలరేగుబంట్లకున్ ♦ విలసిల్లుముత్యముల్
నెలకుబోసినరీతి ♦ వేదవేద్య
వరకావ్యకన్యకల్ ♦ నెరిదురాత్ములకిచ్చి
మోసపోయితినను ♦ మూర్ఖునగిది
గాకుండగానేను ♦ ఘనస్తనసికృపా
వీక్షణాంబులచేత ♦ వెలయుకైత
మునుజెప్పినదినే ♦ మునుమునుకృతినీయ
బూనితినాతండ్రి ♦ పొసగగొనుము
నాకువాగ్ధారగలిగించి ♦ ప్రాకటముగ
బద్యముఖరంగముందుండు ♦ బరమపురుష
చేరికొలచెడినిన్ను హృ ♦ త్సారసము
చక్రిధారిశ్రితమనోజ ♦ చయవిహారి. 46

సీ. అండజవాహాసీ ♦ చండప్రతిజ్ఞకు
రెండవ వేల్పుదా ♦ నుండగలదె
భండనభీమనీ ♦ బలవిక్రమమునకు
రెండవబలవిక్ర ♦ ముండుగలదె
మండలాధిపనీదు ♦ దండిభటాళితో
సండజేరెడిభటు ♦ డుండగలదె
పుండరీకాక్షనిన్ ♦ బోలినసదయుండు
మొండుగా భూస్థలి ♦ నుండగలదె
టాంటటాంటటటాంటట ♦ టాంమటంచు
మింటధ్వనిబుట్ట సాటింతు ♦ మిక్కిలిగను
సరగనిభరాజుపై నెక్కి ♦ సంభ్రమమున
చక్రధారిశ్రితమనోబ్జ ♦ చయవిహారి. 47

సీ. వసుధ్రశీహావసనకు ♦ వననిధిశయనునకు
గిరిరాజసుతకును ♦ గీర్తి మెరయ
దిరుమంత్రరాజంబు ♦ బరువడినుపదేశ
మిచ్చిన వరద శ్రీ ♦ యిందిరేశ
హస్తికహల్యకు ♦ నలద్రౌపదికి కూర్మి
చుట్టంబనైయార్తి ♦ సొంపుమీర
హరియించి మెరసిన ♦ పరమేశ సచ్చింత
మనువకుంఠాదికీర్తి ♦ గరుణమెరయ

జేసితనివింటినాంగీతి ♦ జేసినన్ను
ధృవునిపగిదిగనేలవే ♦ ధృతివిశేష
మహిమనరసింహ్రమొక్కడ ♦ క్షేమముగాను
జయవిహారి. 48

సీ. పంక్తికంఠారిని ♦ పాదాంబుజమ్ముల
క్షితిగాల్చినయ్య ♦ వినుగులేక

పాంబుజస్థుద ♦ చక్కగాను
నరకాట్టహారిణిని ♦ ఘనతరనామాలి
గనముద్రాపనయ్య ♦ రమ్యముగను
చాణూరమదమనని ♦ చారుదివ్యాక్షర
గీతపానము జేతు ♦ ఖ్యాతిగాను

కువలయాపీడవిధ్వంస ♦ కోమలమిగుల
మానసమునుచింతన ♦ మరియొనర్తు
కుంభకర్ణారిని చెంత ♦ గోరినిలతు
బకనిశాటహారానిను ♦ బ్రస్తుతింతు
చక్రధారిధరిత మనోజ్ఞ ♦ జయవిహారి. 49

సీ. దేహంపుజిలకను ♦ దివిరియోనుగు జిక్క
మాంసంపు జవికిని ♦ మదికరంగి

దేవదానవ్రతినొందు ◆ కెలఁగఁగాంచునందు
భార్యయు కన్యలును ◆ బాలగణంబుగ
నిస్వసమ్మున నుసిని ◆ నింత్రితోయమాచింప
కనుమనంగన యొప్ప ◆ కర్తుమనుష్యు
జాడ నేపతినొంపి ◆ చెంగటక దాసులమము
న [illegible] ముద్రికాబొమ్మ [illegible] చి ◆ యంత శేషాద్రి
యటకు నేగి భూపతి [illegible] ◆ [illegible]
[illegible] యుప [illegible] మాదుల ◆ [illegible]
వా [illegible] ◆ వా [illegible]
నక [illegible] తమనో [illegible] ◆ చయవిహారి. 50

సీ. [illegible] ◆ [illegible] మనునో [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible] నేను
[illegible] ◆ [illegible] భక్తి
[illegible] ◆ చెల్వుగాంచ
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]

నాదమహాత్మ్య [illegible] ◆ నలినగర్భ
[illegible] ◆ [illegible] రాత్మ
[illegible] ◆ సుం [illegible] రాంగ
చ [illegible] తమనో [illegible] ◆ చయవిహారి. 51

వే దాం త ప్ర క ర ణ ము.

సీ. ధరను నీశ్వరసృష్టి ◆ నరయ జీవసృష్టి
కనిభేదమొందగు ◆ గేవలముగ
సురలు మునీంద్రులు ◆ జూడ స్థావర
జంగమములగూడి ◆ జగతియందు

నామ్నాయములంకోడ ♦ నరయగాబరమాత్మ
సృష్టియై గనుపించె ♦ స్పష్టముగను
క్షితిమమకారాదు ♦ లతికోధకామాదు
లెల్లనుజూడగా ♦ కల్లలేక
జీవసృష్టియగ్రైయై యొప్ప ♦ జెలగిమిగుల
జీవుడై తాను గన్పించె ♦ జిత్రవిధుల
జీవుడవు నీవె నీవున్న ♦ జీవతతివె
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 52

సీ. ఈషణత్రయమును ♦ నిలవస్త్రషట్కము
సమరసంబునగూడి ♦ క్రమముగాను
నరయనీశ్వరసృష్టి ♦ యనుచుబల్కినవారు
ధరసధోగతికిని ♦ దరలుచుందు
రీశ్వరసృష్టికి ♦ నిలనుమోక్షముగల్గు
సాధనంబైయుండె ♦ సకలవిధుల
జీవసృష్టిదలంప ♦ జెలగివునర్జన్మ
కారణంబైయుండు ♦ కనుగొనంగ
నరుసకామాదు లన్నిటి ♦ వదలినపుడె
జీవుడును ముక్తినొందును ♦ కేవలముగ
అన్నిటికినీవగాదొకో ♦ యాదిదేవ
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 53

సీ. విషయాదులెల్లను ♦ వీడిపోయినగాని
యీజీవునకుముక్తి ♦ యెచటలేదు
యీశ్వరకృతమైన ♦ నీసృష్టిలయమొంది
మరలసృష్టియొనర్ప ♦ మరియు నరయ
నీజీవుడప్పుడు ♦ నింపుగా జన్మించు
చుండడె ప్రాణియై ♦ యొప్పుగాను
సకలజీవులయందు ♦ సమభావుడైయుండు
పక్షపాతములేక ♦ పరగనిట్టి

జీవుడనుబుణ్యపాపకర్మముల్ ♦ జేయుచున్న
జీవుడే దేవుడే గాడె ♦ జీవతతికి
దేవజీవేశ్వరులటన్న ♦ నీవుగావె
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 54

సీ. పరగజీవులు జేయు ♦ పాపౌఘములకును
పుణ్యంబులకును నీ ♦ పుడమిలోను
వారివారికిదగు ♦ వరుసగా సుఖదుఃఖ
ములను గల్పించుచు ♦ ముఖ్యముగను
బుణ్యసంతతినెల్ల ♦ బాలుపొందరక్షించి
పాపజనాళికి ♦ బరగశిక్ష
యును నొనర్చుచునుండె ♦ నుర్విలో జీవుండు
సకలజీవులయందు ♦ సమ్మతముగ
నుండి నెగ్గొంది మరియు న ♦ ఖండవిపుల
వేదవేద్యుండవౌదు ♦ విమలరూప
మందు నైక్యంబు చెందడే ♦ నమరవినుత
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 55

సీ. జపతపస్స్వాధ్యాయ ♦ నిపుణసద్వ్రతదాన
సదుపవాసంబులు ♦ క్ష్మాతలమున
నిష్కామిగనుజేయు ♦ నెరిజనావళికెల్ల
చిత్తశుద్ధియు గల్గు ♦ సృష్టినరయ
నందుచేతనుగాదె ♦ యరయుదత్త్వవిచార
వంతులై యుందురీ ♦ వసుధలోన
దానిచేతనుగాదె ♦ తనరజ్ఞానంబు
హరియించి యామీద ♦ నచ్యుతముగ
తానె బ్రహ్మంబటంచును ♦ తత్పథంబు
నీవెయైతివి రక్షించ ♦ కేవలముగ
జనకుడిదిదెల్పగా లేదె ♦ ఘనశుకునకు
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 56

ఉత్తరగీతలసారాంశములు.

సీ. శ్రీకరమగు దివ్య ♦ చేబూనినలయుద్ర
వ్యము లెల్లగాంచి దీ ♦ పమును మొదటి
చోటవదలుమాడ్కి ♦ సుజ్ఞాన విభవంబు
గలిగినతోడనే ♦ చెలగివెనుక
సాధనముల్ గన్న ♦ సకలశాస్త్రంబులున్
విడిచివేయగవచ్చు ♦ విశ్వమందు
ప్రథితసుధామధు ♦ పానంబు గొనువెన్క
నుదకపానముజేయ ♦ నొప్పిదంబె

ధూమ విరహితమైనడు ♦ దొడరుదీప్తి
హోత్రుజ్వాలాభికాంతుల ♦ ప్రోలినిండు
స్వచ్ఛమగు నీపదాబ్జముల్ ♦ సరగగొలుతు
చక్రధారిశ్రితమనోబ్జ ♦ చయవిహారి. 57

సీ. నవరంధ్రములనొప్పు ♦ ప్రవిమలదేహంబు
చిల్లులభాండంబు ♦ జల్లెడట్లు
నుండుటచేగాదె ♦ యుర్విసుజ్ఞానంబు
స్రవియించుచుండుబల్ ♦ చక్కగాను
సువిధంబుగనుండ ♦ నిలసరబ్రహ్మంబు
కొంచెమైనను బ్రకా ♦ శించదయ్యొ
మనుజమాత్రుండునై ♦ మరిపరబ్రహ్మంబు
గనుగొనజాలునే ♦ క్రమముననెన

దివిరివిజ్ఞానవంతుడే ♦ తెలియగలడు
చిత్కళాధామసద్గోష్ఠి ♦ చెనటికేటుల
దరముగుణరహితబ్రహ్మ ♦ మెరుగుగాక
చక్రధారిశ్రితమనోబ్జ ♦ చయవిహారి. 58

సీ. ధర్మశాస్త్రంబులు ♦ తగనభ్యసించిచ
తుర్వేదవాదముల్ ♦ నిర్వహించి

యధ్యయనాదుల ♦ నతిగబఠించిన
పారంబెఱుంగని ♦ తీరుగాను
సకలభోజ్యాదుల ♦ సంచరించుచుగంటె
రుచికొంచెమెరుగని ♦ రూఢిగాను
గంధపుచెక్కలు ♦ గడుమోసి గాడిదె
పరిమళమెరుగని ♦ కరణిగాను

శాస్త్రములు నేర్చినేర్చి ని ♦ ష్ఫలులెయగుచు
నీమహత్యంబుగానక ♦ నిఖిలజనులు
చెడుగుమార్గంబులందున ♦ జేరిరహహా
చక్రధారీశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 59

సీ. జనుడెంతవరకునీ ♦ జగతిలో బ్రహ్మంబు
నెరుగునందాక బల్ ♦ సరిగదాను
తీర్థయాత్రాదులు ♦ దివిరినిత్యంబును
నైమిత్తికంబులు ♦ నయముగాను
సల్పగావలయును ♦ సరగసద్బుద్ధిచే
బెక్కువ్రతములచే ♦ నిక్కమైన
యావులనేకము ♦ లవనిగల్గినక్షీర
మేకత్వమైయుండు ♦ నేకబుద్ధి

తనువులెన్నైననగాని యీ ♦ ధరణియందు
నాత్మయొక్కటియైయుండు ♦ నవనిగోవు
లట్లుదేహంబు లీక్షీర ♦ మట్లునాత్మ
చక్రధారీశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 60

సీ. ద్విజజాతికగ్నియే ♦ తెలియంగదైవంబు
ఆత్మయోగదైవమంచ ♦ లరుచుంద్రు
మహానీశ్వరులు ధాత్రి ♦ పైనల్పమతులకు
వలనొప్పలోష్టాది ♦ లలితవిగ్ర

హాములై దైవములుగా ♦ నలరారుదత్త్వవే
త్తలకు నెల్లప్పుడు ♦ మెలగునన్ని
చోటులదైవము ♦ సూటిగా నున్నట్టు
లనుభవప్రోద్యోగివై ♦ యవనినుండ
నదియె ఘనమైన కురుభూమి ♦ యదిప్రయాగ
యదియె నైమిశవనమునై ♦ యలరుగాదె
యిన్నిటికినీవె బ్రహ్మాయా ♦ దిందిరేశ
చక్రధారిశ్రిత మనోబ్జ ♦ చయవిహారి. 61

సీ. బ్రహ్మనెరుగువాడు ♦ బరగభుజించిన
జగమందరును గడు ♦ సంభ్రమమున
భుజియించునట్లెయా ♦ బుడమిలోనతిశయ
భక్తిగలినవారి ♦ బహుగదయను
సత్కరించిననది ♦ స్వల్పమైననుగాని
నతిశయంబుగ దోచు ♦ ననవరతము
యోగంబుతోగూడి ♦ యొప్పుచుండెడువాని
కుక్షినయన్నంబు ♦ గొమరు మిగుల
జీర్ణ మొందిన ముందును ♦ జెలగివెనుక
సంతతియువారలెల్లను ♦ సరితరింతు
రనెడి యతిపీవమైతివి ♦ యబ్జనాభ
చక్రధారిశ్రితమనోబ్జ ♦ చయవిహారి. 62

సీ. ఎవనియింటను భిక్ష ♦ యెడతెగనినియతి
జరుగుచుండునచట ♦ పరమవిభుడు
గుడిచినయట్లవును ♦ కొమరొప్పజగమంత
దృష్టినిగాంచు మ ♦ హీస్థలమున
యోగియయినవాడు ♦ భోగేచ్ఛలనుమాని
పరమహంసుండుగా ♦ బరగవలయు
కాకోదరముచెల్మి ♦ కడుమానినట్లుగ
జనచయంబులచెల్మి ♦ సరగవిడిచి

నట్లుశవమునుగనిదూర ♦ మరగినట్లు
దొలగియువతులగాంచిన ♦ దూరమునకు
పర్వులిడువాడె ముక్తుడౌ ♦ పద్మనాభ
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 63

సీ. అశ్వమేధసహస్ర ♦ మాచరించినసప్త
సంతానములగన్న ♦ సరగసీదు
ధ్యానంబుబోలవు ♦ ధాత్రిపైబ్రహ్మహ
త్యయుసతీహత్యయు ♦ దధ్యమతిని
నొకమూఁటుధ్యానించ ♦ వికలంబులైచను
నేకపాదమ్మున ♦ నెసగనిల్చి
తపముజేసినగాని ♦ తనరవేయేడులు
నొకసారి నీకళ ♦ నొగిభజించు
సాటిగానేర్చునొక్కొటా ♦ టోటులేల
నెరిసమాధినిమరినిన్ను ♦ నెరుగువాడు
ముక్తుడగుటయుగాక స ♦ ద్భక్తుడగును
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 64

సీ. హృదయకమలమందు ♦ బదిలంబుగామహ
ర్లోకముందునురుచి ♦ రాకరముగ
జనలోకముందును ♦ దనరికంఠమునందు
కన్నుబొమ్మలమధ్య ♦ చెన్నుమిగిలి
వరతపోలోకంబు ♦ బరువడిభాసిల్లు
మూర్ధ్నంబునందుండు ♦ మొనసిసత్య
లోకమావెనుకను ♦ ప్రాకటంబుగనాభి
యందువెల్గుచునుండు ♦ నతిగమర్త్య
లోకమటుపయిగుక్షిని ♦ నేకతముగ
ఘనభువర్లోకమొప్పుచుం ♦ డునుమహాత్మ
స్వర్గమాగాదె వేదాంత ♦ సరణిగనిన
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 65

సీ. నాసికాగ్రంబున ♦ వాసిగఁబూర్వ్పనం
దమరావతి వెలుంగు ♦ నమరవినుత
దక్షిణకర్ణమం ♦ దక్షిణవహ్నిపు
రమువామకర్ణ మం ♦ దమరుయముని
పురముమరియుదాని ♦ కిరవగునొకప్రక్క
నైరుతిపురముండు ♦ నాణ్యమొప్ప
పృష్ఠభాగమ్మున ♦ బొసగుపశ్చిమదిక్కు
వరుణపురంబుండు ♦ వాడిమెరసి
ఎడమచెవునకుదగ్గర ♦ నెసగవాయు
పురముభాసిల్లె మిక్కిలి ♦ స్థిరముగాను
దేవనీలోనివేగాదె ♦ తెలియనివ్వ
చక్రిధారిశ్రిత మనోబ్జ ♦ చయవిహారి. 66

సీ. ఉత్తరదిశయందు ♦ నుత్సాహమునుజెందు
కంఠంబునాదిగా ♦ కరము మెరసి
వామకర్ణముచెంత ♦ ప్రథితమా దిక్కును
నామభాగంబునఁ ♦ వాసిమెప్పె
వరధనదునిపురి ♦ కరమర్థి విలసిల్లె
నలకాపురమ్మను ♦ నాఖ్యతోడ
పుష్పవతి యనెడి ♦ పురముభాసిల్లెడి
బుష్పకారూఢమై ♦ పూర్ణముగను
చంద్రలోకంబునాచెంత ♦ సాంద్రముగను
కడుప్రకాశంబుతోనుండె ♦ గళలుమించి
యున్నియును నీకళలుగాక ♦ నెవరికళలు
చక్రధారిశ్రితమనోబ్జ ♦. చయవిహారి. 67

సీ. వామనేత్రంబునఁ ♦ సోమశేఖరుడైన
శంభుని పురముండు ♦ జృంభణముగ
వరకపాలంబునం ♦ దరయపరబ్రహ్మ
పురమువెల్గొందు మే ♦ ల్పుణ్యులొప్ప

విశ్వంబునంతయు ♦ న్వివరింపనీ దేహ
మందు నున్నదిగాదె ♦ పొందుగాను
అండపిండాండ బ్ర ♦ హ్మాండంబులెల్లవి
తర్కించిజూచిన ♦ దనరిజగతి
దేహమును బొందియుండెను ♦ తివిరిమిగుల
సకలమును దేహమేనని ♦ సమతగనిన
దేహివీవేగదాయింక ♦ దెలియనెవరు
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 68

సీ. నాసాగ్రమునదృష్టి ♦ భాసమానమనస్సు
చెదరనివిధముతో ♦ మదికుదురుగ
దగనిల్పిమిక్కిలి ♦ జగమందు నిశ్చల
నస్వరూపుడై ♦ మానుగాను
నేకమనస్సుతో ♦ ప్రాకటంబుగనొక్క
నిమిషమాత్రంబైన ♦ నిశ్చలతగ
నుంచినసదిగాదె ♦ నెంచ ఖేచరిముద్ర
యను పేరునొందెనీ ♦ యవనిలోన
నట్టిఖేచరిముద్రను ♦ యతులుమతులు
వేరెపోకుండగను జేసి ♦ వేదవేద్య
నిన్నె సేవింతురెప్పుడు ♦ నిశ్చలముగ
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 69

సీ. కాయంబువెనుకనున్ ♦ బాయకుండియుజాల
నుండినదానినే ♦ నుర్విలోను
వెన్నునందుండుటన్ ♦ వెన్నెముకనియందు
రదినడివీపని ♦ యందురుగాదె
పరగశిరస్సులో ♦ సరిగసహస్రార
మునకును వ్యాపించ ♦ మొనసిదీని
బ్రహ్మనాడియటంచు ♦ బల్కెదరెప్పుడు
దండవీణాకృతి ♦ దనరనందు

వలనగాదొకొ నీపేరు ♦ తెలుల్లమిగను
గలిగెబ్రహ్మైక్యమేజెందు ♦ ఘనులకెల్ల
యిదియెనీపథమైయుండె ♦ నిలగనంగ
చక్రిధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 70

సీ. అరయ యిడానాడి ♦ యనునొక్కటియుగాదె
వామనిశ్వాసంబు ♦ వరసమముగ
శశిమండలమునకు ♦ చనకగోచరమయ్యె
వామనాసపుటంబు ♦ వసతిమీరి
చంద్రిమండలమున ♦ సరసబొందుగనుండు
వామదేశమునందు ♦ పరగగొలచి
యరయమూలాధార ♦ మలరిమొదలునిల్చి
సరిబ్రిహ్మరంధ్రింబు ♦ వరకుగాను
పరగవ్యాపించియుండెనొ ♦ పాదుకొనియు
పితృమహాధ్యానమంచని ♦ పేరుబొందె
సర్వయానంబులీక్షతి ♦ వుర్విదేవ
చక్రిధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 71

సీ. పింగళనాడియూ ♦ లింగశరీరంబు
దక్షిణపార్శ్వంబు ♦ దనరునందు
పుణ్యకర్మంబులుగ ♦ పొలుపొందజేయనై
సంప్రాప్తిజెందును ♦ చక్కగాను
దేవయానమటంచు ♦ దివిరి బునర్జన్మ
రహితంబటంచని ♦ రహినిదెలియ
వలయునొనిదిగాక ♦ నిలనర్చిరాదిమా
ర్గమునగబరగెడు ♦ క్రమతజగతి
సర్వయానంబులును నీవె ♦ సర్వభుతులు
సర్వపక్షంబులును నీవె ♦ సర్వమీవె
నీవెసద్భిందు వందునీ ♦ నిఖిలమునకు
చక్రిధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 72

సీ. సరసపింగళయిడ ♦ సరిమధ్యగానొప్పి
యతిసూక్ష్మమైనట్టి ♦ సతతమవని
వరసుషుమ్నానాడి ♦ పరగమూలాధార
ములు మొదల్ కొనిచాల ♦ ముఖ్యగతిస
హస్రారచక్రంబు ♦ ననుసరించెడుదనక్
కుండలిశక్తిగా ♦ కొమరుమిగుల
గడుబ్రసిద్ధినిబొందు ♦ ఘనసుషుమ్నానాడి
కగ్రభాగంబున ♦ నతిశయిల్లు
తేజమే బ్రహ్మతేజమై ♦ తేజరిల్లు
సకలసర్వాత్మకంబయ్యె ♦ సన్నుతింప
దీనిదెలియంగ వశమౌనె ♦ దేవతలకు
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 73

సీ. శశిసూర్యపావకుల్ ♦ దిశలు గ్రహంబులున్
వేదముల్ ద్వీపముల్ ♦ వెలయునదులు
వరవారినిధులెల్ల ♦ మరిసప్తఋషులెల్ల
బరువడికులగిరుల్ ♦ బ్రహ్మలెల్ల
లోకపాలకులెల్ల ♦ లోకంబులెల్లను
ప్రాభవంబులు నెల్ల ♦ ప్రతిభలెల్ల
సరిసుషుమ్నానాడి ♦ సన్మధ్యగతములై
సర్వచరాచర ♦ సమితినుండ
గలదటంచని శృతిబల్కె ♦ ఘనముగాను
మంత్రపుష్పంబునందునన్ ♦ మరియువినమె
సర్వశ్రుతులును నీవయే ♦ సార్వభౌమ
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 74

సీ. సరససుషుమ్నయన్ ♦ సన్నాడియనునది
సర్వనాడులకును ♦ సహజముగను
నూర్ధ్వమూలమునకు ♦ నుద్భవస్థానమై
పరునడిదీపించె ♦ భవ్యముగను

దిర్యగాదిమనుష్య ♦ దేవసంఘములకున్
లలితశాఖోపశా ♦ ఖలునుగలది
యగుచుపంచప్రాణ ♦ మగువాయుపథముచే
సర్వపరివ్యాప్తి ♦ సాక్షివగుచు
జగదుపాసనకారుడై ♦ జన్మరహితు
డైపరబ్రహ్మమైనట్టి ♦ యమలతేజ
మైననినుస్మరియింతునే ♦ ననుదినంబు
చక్రధారిశ్రితమనోబ్జ ♦ చయవిహారి. 75

సీ. వెలయుడెబ్బదిరెండు ♦ వేలనరంబుల
రంధ్రమధ్యస్థమై ♦ క్రమముగాను
జీవాత్మయనుసది ♦ జెలగుచుండునుసుషి
రాంతర్గతంబులై ♦ యలరియచటి
కరుగగన్ నడుమను ♦ కడువడిఫాలంబు
లాదిద్వారములెల్ల ♦ నడ్డగించ
వాటినిదాటియే ♦ వరసుషుమ్నను జెందు
వాయువుతోగూడి ♦ వరలునూర్ధ్వ
గమనమునుగల్గువాడౌచు ♦ ఘనతజీవి
బ్రహ్మయపరోక్షవేత్తయై ♦ బ్రహ్మమందు
నైక్యమౌననసీమాట ♦ యగదధాత్రి
చక్రధారిశ్రితమనోబ్జ ♦ చయవిహారి. 76

సీ. హంసోహమనుదాని ♦ కర్థమేమనినను
దెలియంగజెప్పెద ♦ దేటపడగ
నూపిరిలోపలి ♦ కుత్సుకమతిలాగు
నప్పుడుసోయని ♦ యంద్రుజగతి
బయటికివదలినన్ ♦ బాటింపమిక్కిలి
హంగాదలంతురు ♦ ప్రాజ్ఞమతులు
జీవవిధంబునన్ ♦ జెలగియెల్లప్పుడున్
చలనంబుగలిగిన ♦ చందమౌట

మరియుహంసోహమైయొప్పె ♦ గరిమతోడ
నిదియె యజపాసమంత్రమౌ ♦ పృథ్విలోన
గురువు నీవుండనిక నేల ♦ గురువునాకు
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 77

సీ. నడచుచునుండిన ♦ నయముగా గూర్చున్న
కాలమందునగాని ♦ లాలితముగ
భోజనకాలమందోజస్సై ♦ శయనించు
వేళలందెప్పుడు ♦ వేడ్కగాను
సర్వకాలములందు ♦ సమబుద్ధినెవ్వరు
వాయుభక్షణసేయ ♦ వలయునట్టి
వారికి నాయువుగ ♦ వసుధలోబోలంగ
బదినూర్లయేండ్లను ♦ బరగగలడ
టనుప్రమాణంబు గలదని ♦ యవ్వయాత్మ
దెల్పితివిగాదె ధృవముగా ♦ దేవదేవ
అల్లనరునకొసంగితో ♦ నాత్మబోధ
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 78

సీ. నదియుదాటను నొక్క ♦ పదిలంబుగలయట్టి
యోడనుగోరియు ♦ నొప్పుగాను
రూఢినానావచే ♦ పోడిమిదరిజేరి
నావగాల్చినమాడ్కి ♦ కేవలముగ
నధ్యాత్మభావంబు ♦ నాత్మగాంచినయెడ
శాస్త్రాదులింకేల ♦ చాలగాను
సరవిధాన్యచయంబు ♦ సంగ్రహించినవారు
తాలునుగోరని ♦ పోలికగను
నఖిలశాస్త్రంబులనువీడి ♦ యధిపులైన
నిన్నుగొలిచిన వారికి ♦ నిత్యముక్తి
గదసురాధారనగధార ♦ కావరావ
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 79

సీ. జీవుండు దేహమ్ముఁ ♦ జెలువుగా ధరియించు
నతనికి బంధంబు ♦ లరయ లేవు
దేహంబులోనుండి ♦ దెలియ జన్మంబెత్తి
నట్టివాడునుగాడు ♦ గుట్టుదెలియ
వరశరీరంబును ♦ వలనొప్పదాల్చినన్
భోగరహితుండగు ♦ బొందుగాను
బంధహేతువుతోడ ♦ బరగుభూతాత్మకం
బగుశరీరముదాల్చి ♦ యలరెనేని
బంధరాహిత్యుడనబడు ♦ భవ్యముగను
సకలబంధాళి దెగటార్చు ♦ స్వామివీవె
నీకుబంధంబుగలదె ♦ నిర్వికార
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 80

సీ. దేహిసుఖుండగు ♦ దివిరిదుఃఖాత్మక
హేతువౌ దేహంబు ♦ నెందునుండు
వాడైననేగాని ♦ పోడిమిసుఖదుఃఖ
విరహితుండననొప్పు ♦ విశ్వమందు
పృథుమరణావస్థ ♦ పృథివిపైనొందినన్
దేహస్థుడయ్యును ♦ దెలియనతడు
పంచత్వదుఃఖమ్ము ♦ బరగగాంచగబోవ
డిందుచేతనుగాదె ♦ పొందుగాను
దేహికెటుగల్గు షడ్భావ ♦ మోహతమము
లనువికారంబు లిలమీద ♦ మనుజపోష
సర్వజీవాత్మవీవెగా ♦ సర్వమునకు
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 81

సీ. తిలలందునూనెదా ♦ చెలగుచుండెడుభాతి
వరక్షీరములయందు ♦ గరిమెతోను
సర్పియుండెడిరీతి ♦ సంతసమొందుచు
కుసుమంబులందునన్ ♦ గొమరుమిగుల

పరిమళంబులభంగి ♦ బహుతర ఫలముల
బహురసంబులమాడ్కి ♦ వసుధలోన
దారువులనుశిఖి ♦ దనరుచుండెడుగతి
ఆకసంబునగాలి ♦ యరుగుకరణి
అన్నమయమయినట్టిదౌ ♦ నరయపంచ
కోశయుతదేహమందునన్ ♦ గొమరుమిగుల
స్వప్రకాశంబవగునట్టి ♦ స్వామివీవె
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 82

సీ. మూర్తిస్వరూపంబు ♦ మునుకొని ధ్యానించు
యోగంబునకునైన ♦ నొప్పుగాను
నరయనిత్యత్వంబు ♦ మరిలేదడంచని
బల్కితివదిగాదె ♦ భక్తవరద
మూర్తిరహితమైన ♦ ముఖ్యతపమునకు
శూన్యత్వమూచుండు ♦ జూచుటకును
శశవిషాణాదుల ♦ చందమైయుండుటన్
మునులెట్లువర్ణించి ♦ మోదమందు
చుందురీరెంటిమార్గంబు ♦ నొగివచింప
వేజనార్గసయనినంత ♦ వేడ్కనరున
కీవుదెల్పితివౌగదే ♦ కేవలముగ
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 83

సీ. కాలపక్వంబునై ♦ కాన్పించి నంతనే
శుద్ధమౌ మనసులో ♦ శోభితముగ
వేదాంతభావంబు ♦ విలసిల్లెనటమీద
వరప్రపంచమునకు ♦ మరియతీత
మయిన బ్రహ్మము మన ♦ మందునగాన్పింప
శూన్యత్వమే లేక ♦ సుస్థిరముగ
నెరిపరబ్రహ్మంబు ♦ సరిగసాక్షాత్కరిం
చియు గానుపించిన ♦ చెలువుగాను

పరగ నుత్తరగీతలో ♦ పార్థివునకు
దెల్పగాలేదె యివియన్ని ♦ తేటపడగ
వరదయాసింధు విశ్వేశ ♦ వాసుదేవ
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 84

సీ. ముఖనాసికములకు ♦ పొందుగామధ్యను
శ్వాసనిశ్వాసముల్ ♦ సంచరించు
ఒకసారి కిరువదియొక్క ♦ వెయ్యారునూ
ర్మారులుపీనినే ♦ ధీరమతులు
అజపగాయత్రి మం ♦ త్రాహుతియనబడు
జీవరూపంబుచే ♦ జెలగుచుండు
పాపపుణ్యములాది ♦ పంచభూతంబులు
పంచేంద్రియములతో ♦ పట్టుబడిన
జీవునకుపాధియుంగ్రి ♦ జెలగులింగ
జీవమంతటి తోడనే ♦ బోవుచుండు
బ్రహ్మభావంబు జెందినన్ ♦ బ్రబలుచుండు
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 85

సీ. కాయంబుజూడగన్ ♦ కడుమలినంబుతో
గూడియుండిన దౌను ♦ గువలయమున
దేహియత్యంతంబు ♦ దెలియగా నిర్మల
త్వముజెంది యుండునౌ ♦ దనరభువిని
వరదేహిదేహంబు ♦ లరయనీరెంటిలో
శుద్ధి దేహమ్మన ♦ సొరిదినాత్మ
కోయని యనినను ♦ నొప్పుగామలభాండ
మనగ్రాలెడిదౌట ♦ మొనసితనువు
జలముచేతను శుద్ధియౌ ♦ చక్కగగన
నాత్మపరిశుద్ధుడౌటచే ♦ నవనిశౌచ
కర్మలెల్ల ననావశ్య ♦ కములుగావె
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 86

సీ. జలముజలంబందు ♦ సరిగబాలునుబాల
యందునన్ గలసిన ♦ చందమును
ఘృతముఘృతంబందు ♦ గొమరొప్పగలసిన
నెట్లుభేదములేక ♦ నేగునట్లు
జీవాత్మకున్ మఱి ♦ శ్రీపరమాత్మకున్
భేదంబుగలదైన ♦ మోదముగను
యాయవిద్యనునెల్ల ♦ నపుడె బోనాడుచున్
విషయసంస్కారంబు ♦ విడివడంగ
జేసినేనియుజీవుండు ♦ జిత్రగతుల
బరగబరమాత్మలోనిల్చి ♦ సకలమందు
దానెపరమాత్మయానట్టి ♦ దైవమీవ
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 87

సీ. వరయాత్మగగనము ♦ వలెసూక్ష్మమైయొప్పి
చూడంగనెప్పుడు ♦ చూడ్కులకును
గానరాకనునుండు ♦ కడునడివ్యాయువు
కరణిగానుండును ♦ ఘనతనంత
రాత్మనుజూచిన ♦ నవనిగన్పడునొక్క
విషయచింతలచేత ♦ వివిధగతుల
నున్నవారలకేల ♦ పన్నుగా నానిర్మ
లాత్మదెలియనౌ మ ♦ హానుభావ
రూఢివేదాంత జన్యప ♦ రోక్షవృత్తి
రూపవిజ్ఞానమైన స ♦ ద్రూపుచేత
సంతరాత్ముడవైనట్టి ♦ యవ్యయుడవు
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 88

సీ. శాస్త్రంబులెల్లను ♦ సరగునలోకంబు
లోనవిచారింప ♦ మానితముగ
నున్నందువలనను ♦ నుర్విలో నొకవేళ
గొంతపఠించిన ♦ గొమరు మిగుల

దత్త్వార్థమెల్లను ♦ దనరసాధించగఁ
గాలంబులేదయ్యె ♦ గానవవని
నరునకాయుష్యంబు ♦ సరిగనూరేండ్లంచు
జాటిరయ్యద్ది శా ♦ స్త్రంబుగాదు
మరిగృహచ్ఛిద్రములవల్ల ♦ మహినివిఘ్న
కరములైయ్యుండు నదిగాదె ♦ కమలనాభ
భక్తివలనను నెంతైన ♦ ముక్తిగలదు
చక్రధారీశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 89

సీ. భూమండలంబున ♦ బొసగమానవతతుల్
పరగనుపస్థయు ♦ మరియుజిహ్వా
లనువాటియందెప్పు ♦ దనివినొందనిరీతి
దృష్టిజేయుచునుంద్రు ♦ తొడరిమిగుల
ఆయోనిజిహ్వాల ♦ యందున బరగెడి
చపలంబులనువీడు ♦ నిపుణులకును
సరగలోకాళితో ♦ సంబంధమేలేద
టంచనితలచరే ♦ యార్యులెల్ల
రీజగమునకతీతుడ ♦ వీవయగుట
సరిగ నీరూపుగనలేరు ♦ సకలసురలు
నాకు దరమెవర్ణింప ♦ నాథనాథ
చక్రధారీశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 90

సీ. వరపూర్వ విషయముల్ ♦ పరగవిసర్జింప
గల యోగివర్యుండు ♦ ఘనముగాను
వపురక్షణమునకు ♦ వనరగు భిక్షయుఁ
చలినివారణకునై ♦ కలిగియున్న
చినిగినచేలంబు ♦ మనసుగోరుచునుండు
పాషాణమును మది ♦ పసిడి శాక
మునుమరిశాల్యాన్న ♦ మునుసమంబుగదాను
జూచుచునుండును ♦ చూడ్కులకును

సూక్ష్మతత్త్వవ లోకమే ♦ సొంపుగోరు
యోగివర్యున కివిగాదె ♦ భోగరహిత
యోగముల్ గానసీవయా ♦ యోగివరయ
చక్రిధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 91

సీ. వరయతికిడినట్టి ♦ పరమభిక్షను నిరా
హారమేయని దాని ♦ నెరుగవలయు
నేగానిభిక్షను ♦ నెరిగ్రహించినరీతి
గనునెంచగూడదే ♦ కరణినైన
యతికొసంగినభిక్ష ♦ నతిరసంబైనను
మంచిదిగాకున్న ♦ మనసుకుదిరి
యొసగినవారలీ ♦ యుర్విబత్యహమును
సోమపానమ్మొన ♦ ర్చుటకుసాటి
ఫలముగాంచెదరదిగాక ♦ బరగనీకు
నిత్యసంతర్పణలుజేయు । నిత్యులదశ
చెప్పశక్యమె నాతండ్రి ♦ శేషశయన
చక్రిధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 92

సీ. తనదగుహిమవంత ♦ మునుబాపుకొనమూరు
చింపులుగలదైన ♦ నింపువసన
మనిధరించియువేడ్క ♦ మానముద్రనుదాల్చి
స్వానుభవమ్ముగా ♦ సల్పునట్టి
యోగంబుచేనొప్పి ♦ బాగుగాజరియించ
మెచ్చుచుందువుగాదె ♦ సచ్చరిత్ర
బూటకంబగునట్టి ♦ పుడమిడంబస్థితు
లణగజేతువుగాదె ♦ యనవరతము
నీదుసద్భక్తి బరికింప ♦ నిత్యముగను
సర్వదుర్గుణచయమంత ♦ సమసిబోదె
వరగుణాధీశ ముచికుంద ♦ వరదశౌరి
చక్రిధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 93

సీ. ధ్యానయోగంబుచే ♦ దనరిన నొకదారు
వందునబుట్టిన ♦ యగ్నిపగిది
నగ్నిలో నైనుండు ♦ నారణికడువడి
కర్మంబులనునట్టి ♦ కరముత్రాళ్ళ
వలననుబంధించి ♦ వరుసమథింపగా
దానిలోబుట్టు సు ♦ జ్ఞానయగ్ని
గాలివశంబుచే ♦ గడుకర్మచయమంత
దగ్ధంబులైపోవ ♦ దనరధాత్రి
నపుడు సుజ్ఞానవంతుడై ♦ యమృతపథము
జెందునాగామి సంచిత ♦ జీర్ణవృత్తి
నట్టివాడవునీవెగా ♦ యరయధాత్రి
చక్రధారిశ్రితమనోబ్జ ♦ చయవిహారి. 94

సీ. తూర్ణనాభియునను ♦ దొడరి సాలెబురుంగు
తనశరీరమ్మున ♦ దప్పకెపుడు
నూలునుబుట్టించి ♦ చాలగా చిత్రంబు
లగునల్లకములతో ♦ నమితవిధుల
దానెసృష్టిస్థితి ♦ దగులయభూతుగన్
జేయుచుండెనుధాత్రి ♦ జెలగివేడ్క
బరగనీవిధముగన్ ♦ మరినీ ప్రపంచంబు
మనమందు దిలకించి ♦ మాన్యులకట
చింతలెల్లను దిగనాడి ♦ చిత్తమందు
బ్రహ్మముంజేరి యుందురో ♦ భక్తరక్ష
బ్రహ్మలకు బ్రహ్మవైతివో ♦ ప్రాకటముగ
చక్రధారిశ్రితమనోబ్జ ♦ చయవిహారి. 95

సీ. శ్రీకంఠెపూడి పు ♦ రీవరంబందున
పింగళివారను ♦ పేరువడసి
సద్భక్తుడనగను ♦ జగతి ప్రసిద్ధిచే
దనరుమల్లయ్యాఖ్యు ♦ ధర్మపత్ని

యైనకామాంబకు ♦ ననుగుసుతుండనై
. హరిహరబ్రహ్మల ♦ ననుదినంబు
భక్తినిగొలచుచు ♦ బరగు సుబ్రహ్మణ్య
కవిపూర్వ వెంకటా ♦ ఖ్యను నెసగుచు
నార్యులకుసేవ లొనరింతు ♦ ననుదినంబు
శతకమురచించి యొసగితి ♦ శక్తికొలది
దీనిగైకొనుమాయయ్య ♦ దీనపోష
చక్రధారిశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 96

సీ. ధరణిభారద్వాజ ♦ వరమునిగోత్రుఁడ
నారువేల నియోగు ♦ లందునొకడ
ప్రవిమల మయినయా ♦ పస్తంబసూత్రుడ
హరిభక్తినేప్రొద్దు ♦ నరయువాడ
కంటెపూడి శివారు ♦ కట్టవార్పరముల
కరిణీకనిరతిమై ♦ గ్రాలినాడ
దాసజనావళి ♦ దాసుండనై చాల
కూర్మితో పెద్దల ♦ గొలుచువాడ
నరహరిని నాత్మ నిరతంబు ♦ నమ్మినాడ
నన్యచింతలపై భ్రాంతి ♦ నడచినాడ
సన్నిధిని జేర్చుకోవయ్యా ♦ సన్నుతింతు
చక్రధారిశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 97

సీ. కోదండరాముని ♦ కొలువెరుంగుదుగాని
గ్రంథముల్ రచియించు ♦ ఘనమెరుంగ
యతిగణప్రాసంబు ♦ లతిశయంబుగగాన
లక్షణమార్గంపు ♦ లఘువెరుంగ
శబ్దార్థలక్షణ ♦ శైలినేమియెరుంగ
సప్పకవీయంబు ♦ నరసియెరుగ
అమరసంగ్రహమును ♦ వ్యాకరణంబును
మొదలెజూడగ లేదు ♦ యిదినిజంబు

తప్పులున్నను దయయుంచి ♦ యొప్పుగాను
సవరణలుజేయ నాకోర్కె ♦ సఫలమంద
సుకవులకు మ్రొక్కితీవేళ ♦ శోభితముగ
చక్రధారీశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 98

కృ తి ప తి వ ం శా ను క్ర మ ణి క.

సీ. తొల్లిమల్లయకవి ♦ చల్లగాశ్రీశైల
మందునగూర్చుండి ♦ యటతపంబు
జేయుచున్నంతలో ♦ జెనటులు రోహిలాల్
కరవాలములచేత ♦ గాయమంత
నరుకుచున్ననుమది ♦ హరమహాదేవయం
చురునుతుల్ సల్పెడి ♦ తరితుపాకు
లెల్లబారులొనర్చి ♦ యేయమ్రోగకయుంట
చింతజేబోయిరి ♦ శ్రీఘగరిమ
పరమభక్తుండు సుగుణుండు ♦ భాసురుండు
సంతతానందభావుండు ♦ సాత్వికుండు
యిట్టిభక్తవరుండిల ♦ యెవరుగలరు
చక్రధారీశ్రిత మనోజ్ఞ ♦ చయవిహారి. 99

సీ. శ్రీరవికులజాత ♦ శ్రీజానకీనాథ
పావనాకారమై ♦ పరగునీదు
నిర్మలకీర్తిని ♦ నేసీసపద్యంబు
లనుగూర్చితినిగాదె ♦ ఘనతరముగ
పద్యమాధుర్యమా ♦ ఫలసమర్పణనీకు
చిత్తమందిచ్చితి ♦ శ్రీనివాస
కైకొనిదయచేత ♦ ఘనపద్యసుమమాల
గంఠమందునదాల్పు ♦ కమలనాభ
భక్తివలనను నీకునా ♦ భావమందు
నర్పణము జేసితిన్నియున్ ♦ సర్పశయన
పరమవాసుండ కౌసల్య ♦ వరసుతుండ
చక్రధారీశ్రితమనోజ్ఞ ♦ చయవిహారి. 100

13101